ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH

Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126

Reg. H. 309

Largest Circulated Telugu Daily Published From The Capital

ఉదయం *

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

ఆంధ్రభూమి చందారేట్లు

	ఫ్రాంకింగ్ ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	4-10	4-75	5-35
మూడు నెలలకు	12-25	14-00	16-00
ఆర్నెల్లకు	24-00	27-50	31-50
సంవత్సరానికి	47-00	54-00	62-00

చిరునామాలు మార్చుకోవలసిన పేపర్ "ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆంధ్ర)

పెండ్లిండ్లకు కొత్త స్టాకు
బనారసి కటాన్, కంచి, ఆర్ని, హ్యాండ్‌లూమ్ సిల్క్ చీరెలు
ఎండికకు అధిక గ్రేడులో వున్నాయి
క్వీన్స్
117, ఎమ్. జి. రోడ్, సికింద్రాబాద్
ఫోన్: 75606
(Khan & Sons)

112393

సంపుటి 11 : సంచిక 242 * సికిందరాబాద్ 10—6—1971 గురువారం * 6 పైసలు : 13 పైసలు

విదేశీ చమురు కంపెనీల జాతీయకరణలో సాధకబాధకాలపై పరిశీలన

కేరళ భూసంస్కరణల చట్టం నిబంధనలు చెల్లవని హైకోర్టుతీర్పు

కొచ్చిన్, జూన్ 9 (యు.ఎన్.ఐ.)
కేరళ భూసంస్కరణల చట్టంలో కౌలుదారుల భూములకు సంబంధించిన నిబంధనలు రాజ్యాంగానికి విరుద్ధమని కేరళ హైకోర్టు నేడు మెజారిటీ తీర్పు ఇచ్చినది.

కౌలుదారు తాకట్టు దారులు స్వాధీనపరచుకున్న విదేశీయుల భూములకు సంబంధించి ఇచ్చిన తీర్పు చెల్లదని నిబంధన వ్యవసాయేతర భూములకు కూడా వర్తిస్తుంది కాబట్టి వ్యవసాయ సంస్కరణలుగా ఈ నిబంధన చెల్లుబడి కాదని ఫిటిషనర్లు వాదించారు

రాజ్యాంగం 31వ సూత్రానికి నిబంధన ప్రతికూలంగా ఉందని న్యాయమూర్తులు తమ తీర్పులో పేర్కొన్నారు

కుష్ఠువ్యాధి నిర్మూలనకు 5 కోట్ల కేటాయింపు

న్యూఢిల్లీ, జూన్ 9 (పిటిఐ)
దేశంలోనుమారు 25 లక్షలమంది కుష్ఠువ్యాధితో బాధపడుతున్నారనీ బాలలో వదిలిక్షణకంటి తక్కువమందికే వైద్య సౌకర్యాలు లభించాయనీ ఆరోగ్యశాఖ సహాయమంత్రి డాక్టర్ బి.వి. పాటస్కర్ నేడు రాజ్యసభలో తెలిపారు

మొత్తం 219 చికిత్సా కేంద్రాలలో 33వేల పడకలు ఉన్నాయనికూడా ఆయన చెప్పారు

ఆ వ్యాధి నిర్మూలనకుగాను రాబోవు [illegible] 5 కోట్ల రూపాయలు [illegible] రూపాయలు [illegible] కోటి మంది పిల్లలకు [illegible] పిల్లలకు సహాయం [illegible] తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాలలో ఆ వ్యాధి అధికంగాఉన్నదని పేర్కొన్నారు.

రాజ్యసభలో మంత్రి పి. సి. సేఠీ ప్రకటన

పూర్వపు ఒప్పందాలలోని షరతుల మార్పునకై ప్రస్తుతం చర్చలు జరుగుతున్నట్టు వివరణ

న్యూఢిల్లీ, జూన్ 9 (యు. ఎన్. ఐ)
విదేశీ చమురు కంపెనీలను జాతీయం చేస్తే వచ్చే సాధక బాధకాల గురించి ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తున్నదని లోగడ కుదుర్చుకున్న ఒప్పందాలలోని కొన్ని ఇబ్బందికరమైన అంశాలను తొలగించేటట్టు చూడడానికి ప్రస్తుతం చర్చలు సాగుతున్నాయనీ పెట్రోలియం,రసాయనాల శాఖ మంత్రి శ్రీ పి. సి. సేఠీ నేడు రాజ్యసభలో తెలిపారు.

క్రూడ్ ఆయిల్ సరఫరా పరిస్థితి, విదేశీ హార్డ్ కరెన్సీ పరిస్థితి మొదలైన వాటిని దృష్టిలో పెట్టుకుని జాతీయకరణ సమస్యను పరిశీలించవలసి ఉంటుందని భూపేష్‌గుప్తా సూచనకుసమాధానమిస్తు ఆయన చెప్పారు

విదేశీ చమురు కంపెనీలు తమ స్వంత వర్తకాన్ని రూడ్ ఆయిల్ సరఫరా చేసుకోవచ్చని లోగడ కుదుర్చుకున్న ఒప్పందాలలో ఉన్నదనీ, అదే పెద్ద ఇబ్బందిగా తయారైనదనీ అందుకే స్వదేశంలో క్రూడాయిల్ కోసం అన్వేషణను తీవ్రతరం చేస్తు విదేశాలనుండి కూడా సరఫరా చేసుకొనడానికి యత్నిస్తున్నామని ఆయన వివరించారు

ఆ కంపెనీలలో ఎక్కువ వాటాలను [illegible] పరిస్థితి [illegible] సమస్యలు [illegible] ఉన్నాయి అని ఆయనకు సమస్యలు [illegible] మితి తీసుకుంటూగా ఇప్పుడు మళ్ళీ ఆ [illegible] ఒప్పందాల తొలగింపడము అదే సమస్య ఒకటి ఉన్నదని మంత్రి చెప్పారు.

మాటలో తప్పక్రింద లోపం శూన్యమైన సోషలిజం

రాజ్యసభలో అధికార కాంగ్రెస్ సభ్యునివిమర్శ

న్యూఢిల్లీ, జూన్ 9 (పి.టి.ఐ)
సోషలిజం మన ప్రభుత్వం మాటల్లో తప్ప చేతల్లో కానరావడం లేదని నేడు రాజ్యసభలో ఒక డి. యం. కె సభ్యుడు, చివరకు అధికార కాంగ్రెస్ సభ్యుడు కూడా విమర్శించారు.

కేంద్రప్రభుత్వ బడ్జెట్‌ను ఆత్మహత్యా సదృశమైన చర్యగా డి.యంకె. సభ్యుడు శ్రీ జి.వి. అప్పుదొరవిమర్శించారు సోషలిజాన్ని గురించిన బూరుకపు మాటలు ఈ అత్మవంచనను ప్రభుత్వం ఇకనైనావిరమించాలని మాటలో ఇంకా ఎక్కువకాలాలు గడుపలేరని అన్నారు

[illegible] ఆర్థిక విధానం ద్వారా సోషలిజంఎన్నడూ సాధించలేదనీ అధికారకాంగ్రెస్ సభ్యుడు శ్రీ మహతాబ్‌ఖర్ కాయస్థ్ అన్నారు

మంత్రులు హార్డ్‌పెంటు సభ్యులు తమ వేతనాలలో పది శాతం తగ్గించుకోవాలని శ్రీ అక్బర్ అలీఖాన్ (అ. కాం) కోరారు ప్రభుత్వం చెప్పే మాటలకు చేసే చేతలకు పొంతన లేకుండా పోతున్నదని ఆయన విమర్శించారు.

సెలవులు తగ్గించాలని ప్రభుత్వం ఆలోచ

న్యూఢిల్లీ జూన్ 9 (యు.ఎస్.ఐ)
దేశానికి చిరస్మరణీయులైనవారు చేసిన నాయకుల జయంతులకు పర్వతులకు ప్రభుత్వం సెలవులను ప్రకటించేకన్నా వారిస్మృతి చిరస్థాయిగా ఉండేలా నిర్మాణాత్మకమైన పద్ధతులను ఆలోచించాలని ప్రభుత్వం భావిస్తున్నదని హోం వ్యవహారాల సహాయమంత్రి ఆర్. ఎస్. మిశ్రా నేడు లోక్‌సభ ప్రశ్నల సమయంలో తెలిపారు

డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ జయంతిని ప్రభుత్వం ఎందుకు సెలవు దినంగా ప్రకటించలేదని ఎస్. ఎం. బెనర్జీ వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ దేశం అభివృద్ధి చెందడానికి అన్ని విధాలా ప్రయత్నించవలసిఉండగా సెలవును పెంచుతూ పోవడం సరియైన పద్ధతి కాబోదని చురకంటిన సభ్యులను గౌరవించినవారం కాలేమని మిశ్రా తెలిపారు.

నాగర్‌వాలాకేసు విచారణ తీరుపై వాదోపవాదాలు

న్యూఢిల్లీ, జూన్ 9 (యు ఎన్ ఐ)
ఢిల్లీ సేఠ్ బ్యాంకు ఆఫ్ ఇండియానుంచి 60 లక్షల రూపాయలు మోసంచేసితెప్పించుకున్న రుస్తుమ్ సోహ్రాబ్ నాగర్‌వాలా కేసు విచారణ చెల్లనేరదని ఢిల్లీ హైకోర్టు శ్రీ ఊర్మిళేశ్ రూ దాఖలుచేసిన దరఖాస్తుపై ఢిల్లీ హైకోర్టులో న్యాయమూర్తి దిలీప్ కపూర్ నేడు ప్రాథమిక విచారణ జరిపారు.

ఈ కేసుపెట్టే అధికారం దరఖాస్తుదారుకు ఉన్నదా లేదా అన్న విషయంపై లేఖ వాద ప్రతివాదాలు వింటారు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను మోసంచేసినందుకు నాగర్‌వాలాకు ఢిల్లీ మెజిస్ట్రేట్ పై 27 వ తేదీనాడు నాలుగేళ్ల కఠిన కారాగారవాస శిక్షను నాలుగు వేల రూపాయల జుల్మానాను విధించారు జుల్మానా చెల్లించనిపక్షంలో మరో యేడాది కఠిన శిక్ష అనుభవించాలని ఉత్తర్వు చేశారు.

ఆరంభంలో న్యాయమూర్తి కపూర్ దరఖాస్తుదారును ఇటువంటి దరఖాస్తు పెట్టుకోవానికి వీలు ఉన్నదా అని ప్రశ్నించారు దానిపై దరఖాస్తుదారుని న్యాయవాది న్యాయ నిర్వహణకు భంగం కలిగించే అంశాలను కోర్టు దృష్టికి తీసుకురావడానికి క్రిమినల్ ప్రొసీజర్‌కోడ్ 439 వ సెక్షన్ క్రింద పొరుకునికి అధికారమిస్తున్నదని అన్నారు

నాగర్‌వాలాకు నాలుగేళ్ల శిక్ష విధించడం చట్ట విరుద్ధమని, మేజిస్ట్రేట్ తన అధికారాలను అధిగమించి వ్యవహరించారని న్యాయవాది అన్నారు.

జుడిషియల్ మెజిస్ట్రేట్‌కు రెండేళ్లకు మించిన శిక్ష విధించే అధికారం లేదని అయన వాదించారు

కోర్టు: తీర్పు [illegible] సంగతి అట్లా ఉంచండి

న్యాయవాది: అలా ఉంచడానికి వీలు లేదు. మాదాదనలో అదొక ముఖ్యాంశం

కోర్టు: ఇతే ఇటువంటి దరఖాస్తులు వెయ్యి వస్తాయి

న్యాయవాది: ప్రస్తుతానికి ఒక్క దరఖాస్తే ఉన్నది వెయ్యి దరఖాస్తులువచ్చి నప్పుడు ఇదివరకేఅటువంటి దరఖాస్తుపై విచారణ జరుగుతున్నదని చెప్పవచ్చు

ఇటువంటి దరఖాస్తులు పెట్టవచ్చునని చూపే పూర్వదృష్టాంతాలేవైనా ఉన్నాయా అని కోర్టు అడుగగా న్యాయవాది దృష్టాంతాలేవీ లేవన్నారు

మనదేశంలో క్రిమినల్ లా పరిణతిలోనే కనీ వినీ ఎరుగనివిధంగా ఈ కేసు విచారణ జరగడంవల్లనే అత్యంతరం చెబుతున్నామని న్యాయవాది అన్నారు.

బాగ్దాదు భారత విదేశాంగ మంత్రి ఆగమనం

బాగ్దాద్, జూన్ 9 (ఎ.పి)
భారతదేశంలోని తూర్పు బెంగాల్ శరణార్థులకు పరిస్థితిని పశ్చిమ జర్మనీ నాయకులతో చర్చించే నిమిత్తం భారత విదేశ వ్యవహారాల మంత్రి స్వర్ణసింగ్ నేడు ఇక్కడికి వచ్చారు

స్వర్ణసింగ్ పశ్చిమ జర్మనీ ప్రధాని విల్లీబ్రాంట్, విదేశాంగ మంత్రి ఈగన్ ఫ్రాంక్‌తో సంప్రతింపులు జరుపుతారు శరణార్థులకు పశ్చిమ జర్మనీ నుండి సహాయాన్ని సంపాదించే విషయం ఆయన చర్చించుతారు.

[illegible]క్ సైనిక విమానాలు 16 మారు భారత గగనసీమ ఉల్లంఘన

న్యూఢిల్లీ జూన్ 9 (యు ఎన్.ఐ)
మార్చి 25వ తేదీ నుండి ఇప్పటివరకు పాకిస్తాన్ సైనిక విమానాలు 16 మార్లు భారత గగనసీమను ఉల్లంఘించారు

ఈ పరిణామాలు ఉల్లంఘనలలో 11తూర్పు విభాగంలోను 5 పశ్చిమ విభాగంలోను జరిగాయి తూర్పుబెంగాల్ పై బాంబులు వేయడంలో ఈ ఉల్లంఘనలు జరిగాయా లేదో తెలియదు రాజ్యసభలో రక్షణ మంత్రి జగజీవన్‌రామ్ ఈ సమాచారాన్ని తెలిపారు. పది గగనసీమ ఉల్లంఘనలకు సంబంధించి పాకిస్తాన్ నిజమైనదానికి ఆధారం తెలిపారని వానికి సరిగా సమాధానం అందలేదని రక్షణ మంత్రి తెలియచేశారు భారత రక్షణ దళాలు అప్రమత్తంగా ఉన్నారని ఇట్టి ఉల్లంఘనలనుఎదుర్కొనగలరని ఆయన తెలిపారు

సిబ్బందికి ప్రభుత్వ సహాయంపై నెలాఖరులోగా ఉత్తర్వు జారీ

హైదరాబాద్ జూన్ 9 (యు.ఎన్.ఐ)
ప్రభుత్వోద్యోగులకు ఆర్థిక సహాయం మిచ్చే విషయమై జూన్ 14వ తారీఖు నాడు రాష్ట్ర మంత్రివర్గం సమావేశమై నిర్ణయం తీసుకుంటుందని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు యు.ఎన్.ఐ విలేకరికి తెలియపరచారు

ఎన్.జి.వోలు, ఉపాధ్యాయులు, స్థానిక సంస్థల సిబ్బంది సమ్మె విరమించడానికి దారితీసిన ఒప్పందం ప్రకారం తాత్కాలికసహాయం, ఇంటిపన్ను అలవెన్స్ సిటీ అలవెన్సుగురించి అవసరమైన సమస్యలను గురించి ముఖ్యమంత్రి నిర్ణయాలు తీసుకోవలసి ఉన్నది

ఈ నిర్ణయాలన్నిటికీ హామీనిచ్చి ప్రభుత్వం నెలాఖరులోగా ఉత్తర్వు జారీ చేస్తుందని ఆలస్యంచేయడం జరగదని ముఖ్యమంత్రి అన్నారు.

ముఖ్యమంత్రినేడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. కె. రావును పిలిపించి సమ్మెఅనంతర పరిణామాలపై చర్చజరిపారు

సిబ్బంది నాయకుల అభ్యర్థన

జూన్ 14 వ తేదీనాడు జరిగే మంత్రి మండలి సమావేశంలో సిబ్బందికి ఇవ్వవలసిన ఆర్థిక సహాయం సమస్యను పరిశీలించ బోతున్నట్టు ముఖ్యమంత్రి వెలడించడంపట్ల తెలంగాణా ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితి కన్వీనర్ శ్రీ జి రామచంద్రారెడ్డి తెలంగాణా ఎన్ జి వోల సంఘం అధ్యక్షుడు శ్రీ కె. రామకృష్ణారెడ్డి హర్షాన్ని ప్రకటించారు

ఒక సంయుక్త ప్రకటనలో వారు గతంలో మాదిరిగానే తమపోరాటం ఉద్యోగులకు ప్రభుత్వానికి మధ్య ఇతోధికంగా మానసిక దోహదం కల్పించేటందుకైతే నేమి, ద్వేష భావంలేకుండా చేయడానికైతే నేమి సమ్మె కాలపు వేతనం గురించి పునఃపరిశీలన జరిపి, మానవతా దృష్టిలో ఉద్యోగులకు సమ్మెకాలపు వేతనం చెల్లించాలని ముఖ్యమంత్రిని మంత్రివర్గాన్ని కోరారు.

కార్యాచరణ సమితి నుండి ఎస్. రామకృష్ణయ్య రాజీనామా

సమ్మె విషయమైనట్టు ఒప్పుకోలు

విజయవాడ జూన్ 9 (పి టి ఐ)
యాభై ఆరులోపుల పాట ఎస్ జి వోలు, ఉపాధ్యాయుల సమ్మె నడిపిన ప్రభుత్వోద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితి సభ్యత్వానికి శ్రీ సింగరాజు రామకృష్ణయ్య రాజీనామా ఇచ్చారు ఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్‌కు ఆయన ప్రధాన కార్యదర్శి సంయుక్త కార్యాచరణ సమితి ఈ సమ్మెను విజయవంతంగా నడుపుటకై పోయినదని గౌరవ ప్రదమైన పరిష్కారాన్ని సాధించలేక పోయినది. కాబట్టి సమితి సభ్యుడుగా ఈ వైఫల్యం తనకుగల బాధ్యతను గుర్తిస్తూ రాజీనామా ఇస్తున్నట్టు ఆయన తెలియజేసారు.

ఫార్మోజాపై హక్కును వదులుకోవడానికి చైనా సంసిద్ధత

ఆస్ట్రేలియా విదేశాంగమంత్రి వెల్లడి

వియన్నా, జూన్ 9 (ఎ.పి)
గత నెలలో ఆస్ట్రేలియాతో దౌత్య సంబంధాలను ఏర్పరుచుకొన్న నంతరంలో, ఫార్మోజాపై తమకు హార్డ్ హక్కులు కలవనే వాదాన్ని విడనాడు తామని చైనా అంగీకరించినట్లు ఆస్ట్రేలియా విదేశాంగమంత్రి డంకన్ కిర్క్ లాండ్ నేడిక్కడ వెల్లడించారు

"సార్వభౌమికమైన కొన్ని సూత్రాల ప్రాతిపదికపై" ఆస్ట్రేలియా ప్రభుత్వం విధించిన పరతులకులోబడి పరస్పర పరిగణనకు రాయబారుల నియమకానికై సంప్రదింపులు జరపడానికి తొలత చైనా అంగీకరించినదని ఆయన తెలిపారు

అయితే ఫార్మోజాపై హక్కుసుగురించి చైనా వాదనను అంగీకరించడానికి నిర్ణయంగాలేమని తాము తెలిపినట్టు ఆయన అన్నారు

"చైనాకు న్యాయ సమ్మతమైన ప్రభుత్వంగా పెకింగ్ ప్రభుత్వాన్ని ఆస్ట్రేలియా గుర్తిస్తున్నదని" పేర్కొంటూ, ఫార్మోజా ప్రస్తావన లేకుండా సంయుక్త ప్రకటన వెలువడినదని ఆయన వివరించారు.

లోగడ ఇటలీ, కెనడాదేశాలు చైనాను గుర్తించినప్పుడు, ఫార్మోజా చైనాలో అంతర్భాగంగా అప్రకటనలో పేర్కొనడం జరిగింది.

బీహార్‌కు ఎనిమిది నుండి కొత్త మంత్రులు

పాట్నా, జూన్ 9 (యు.ఎన్.ఐ)
బీహార్‌లో భోలాపాస్వాన్‌శాస్త్రి మంత్రివర్గాన్ని నేడు ఎనిమిదుగురు కొత్తమంత్రులను చేర్చుకొనడంద్వారా విస్తరించారు

ఈ కొత్తవారిలో శ్రీయుతులు రాదామోహన్, చంద్రశేఖర్‌సింగ్, నాగేంద్రప్రసాద్, రామానందసింగ్‌యాదవ్, లాలాసింగ్ త్యాగి, రఘిర్‌లాల్ శ్రీమతి రామదులారి సిన్హా

ఈ కొత్తవారిలో శ్రీయుతులు రాదామోహన్, చంద్రశేఖర్‌సింగ్, శ్రీ త్యాగి శ్రీ రఘిర్‌లాల్ మొదటిసారి మంత్రి పదవిని పొందారు లక్ష్మీనారాయణదాసోగారాయి మంత్రివర్గంలో సభ్యులుగా ఉన్నారు.

నేటి ప్రమాణస్వీకారాల అనంతరం మంత్రిమండలిలో అధికార కాంగ్రెస్ సభ్యుల సంఖ్య తొమ్మిది అయింది.

తూర్పు బెంగాల్ శరణార్థుల పంపివేతకు తక్షణచర్యలు

సోవియట్ ప్రధాని కోసిగిన్ సూచన

మాస్కో, జూన్ 9 (రాయిటర్)
తూర్పు బెంగాల్ నుండి భారతదేశంలోనికి వచ్చిన లక్షలాది మంది శరణార్థులు తిరిగి తమ మాతృభూమికి చేరుకోగలుగడానికి అనువైన పరిస్థితులు కల్పించాలని సోవియట్ ప్రధాని అలెక్సీకోసిగిన్ నేడు రాత్రి ఇక్కడ ఒక ఎన్నికలసభలో హెచ్చరించారు అన్నారు.

భారత ఉపఖండంలో నెలకొన్న పరిస్థితి సోవియట్ ప్రభుత్వానికి ఆందోళన కలిగిస్తున్నదని ఆయన అన్నారు

కాందిశీకుల తరలింపునకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.

వియత్నామ్‌లో అమానుషత్వం ప్రదర్శిస్తున్నప్పటికీ అమెరికాతో నిర్మాణాత్మకమయిన చర్చలకు తమ దేశం ఎల్లప్పుడూ సిద్ధమేనని ఆయన అన్నారు.

భారత విదేశాంగ మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్‌తో ఆయన నిన్న మాట్లాడారు 1965 లో భారత-పాక్ యుద్ధాన్ని అంతమొందించిన తాష్కెంట్ ప్రకటనను ఆయన ప్రస్తావించారు

తూర్పుబెంగాల్‌లో అంతర్యుద్ధంముగిసి శాంతి ఏర్పడాలంటే అన్నిటికంటేముందు అక్కడ సైనికపరిపాలనను అంతమొందింపి పౌరపరిపాలనను నెలకొల్పవలసి యుంటుందని బ్రిటిష్ విదేశాంగమంత్రి శ్రీ అలెక్ డగ్లస్‌హోమ్ అన్నారు

ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులకు అధికారం అప్పగించేవరకు అక్కడ శాంతి సాధ్యంకాదని ప్రెసిడెంట్ యాహ్యాఖాన్ కూడా ఈ విషయం గుర్తించారని తాను భావిస్తున్నానని దీనికి అవసరమైన చర్యలను తమ దేశం ఎల్లప్పుడూ సిద్ధపరుస్తుందని ఆయన గ్రహించుకున్నారని కూడా తాను ఆశిస్తున్నానని బ్రిటిష్ విదేశాంగ మంత్రి నేడు పార్లమెంటులో ప్రకటించారు

బడ్జెట్ ప్రతిపాదనలు అభివృద్ధికి అవరోధం

లోక్‌సభ చర్చలో వాజపేయి విమర్శ

న్యూఢిల్లీ, జూన్ 9 (యు ఎస్.ఐ)
సాధారణబడ్జెట్‌పై నేడు లోక్‌సభ చర్చలో ఆర్థికమంత్రికి నిశితవిమర్శలతో ప్రశంసలు సైతం లభించాయి.

20 గంటలపాటుకొనసాగినచర్చకు ఆర్థికమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు సమాధానమిస్తారు.

ఉపసంఘ నాయకుడు శ్రీ వాజపేయి ప్రసంగిస్తూ ఈ బడ్జెట్ అభివృద్ధికి వ్యతిరేకమైనదనీ, దీనివల్ల పొదుపు పెరగదు కాని, ఆదాయాలలో వ్యత్యాసాలు తగ్గుతాయి కాని తగ్గబోదని అన్నారు.

ఆర్థిక విధానాలను కేవలం ఆర్థికపరంగా చేయడంలో సరిపోదనీ జాతీయ స్థాయిలో ఆర్థిక పునర్నిర్మాణంపై ఏకీభవించడంలేదని ఆయన అన్నారు.

ఆర్థిక, సామాజిక లక్ష్యాలసాధనపై దేశం పరిపక్వతను అనుసరించాలని ఆయన అన్నారు.

ప్రభుత్వ స్థిరపరిస్థితులలో అర్థంలేని కృషితో వ్యవహరించినందుకే శ్రీ చవాన్‌ను మాజీమంత్రి శ్రీ టి.టి. కృష్ణమాచారి ప్రశంసించారు.

బడ్జెట్‌లో శ్రీ చవాన్ సూచించిన సమ్మిళిత సూత్రాన్ని అనుసరించిన పక్షంలో ఆనతరాలలోనే ప్రభుత్వం వాగ్దానాన్ని నిర్మూలించగలదని ఆయన అన్నారు

దేశంలోని యువజనులు పెరమార్గం పట్టకుండా నిరాశకలగకుండా ఉద్యోగ నిర్మూలనకు భారీస్థాయిలో శ్రీ న్యాయమంత్రి పరిష్కారాలు [illegible] తెలిపారు.

ఈ సమస్య పరిష్కారానికి [illegible] కేటాయింపులు [illegible] తొట్టుపంటలకు, [illegible] ఉపయోగపడు [illegible] తెట్టు కాపీయాలు [illegible] అన్నారు

దేశాన్ని [illegible] పట్టడం శ్రీ [illegible] కాంగ్రెస్) పేర్కొన్నారు

బడ్జెట్‌లో [illegible] తమను ఉపయోగిస్తున్న [illegible] భారం [illegible] (స్వతంత్ర) అన్నారు

[illegible] యువజనుల [illegible] ప్రశంసించారు.

[illegible] పెట్టకపోతే దేశం పురోగమించజాలదని శ్రీ నీతిపాల్ కపూర్ (అధికార కాంగ్రెస్) అన్నారు

శ్రీ వాజపేయి ప్రభుత్వాన్ని నిశితంగా విమర్శిస్తూ గ్రామీణ ప్రాంతాలలోని దరిద్ర రైతులు మనకు అన్న వస్త్రాలు అందిస్తున్నప్పుడు వారి భారానికి గురిచేశారని అన్నారు

అధికార కాంగ్రెస్ అభ్యర్థులు గ్రామీణ సంస్థులు పెద్ద సంఖ్యలో ఎన్నికకావడమే మనకి కారణమా అని ఆయన అన్నారు.

పరోక్షంపై ఎన్ను పెచ్చించుపన్ను [illegible] స్కాలర్ యజమానులకేమీ నష్టం ఉండదని అనుకుంటే పొరపాటేనని ఆయన అన్నారు.

మధ్య తరగతి స్థితిని ఆదాయంకల రాష్ట్రాలనే బడ్జెట్ ప్రతిపాదనలపట్ల సంతోషం కలిగించిందని ఆయన అన్నారు

ఆదాయాలపై ఈవిధంగా పన్నులు విధించాక ఆడంబర పూరితమైన దుబారా ఖర్చుపై అదుపులేదనీ, ఇటీవల మహారాష్ట్రలో ఒక వివాహం విందుకు లక్షన్నర ఖర్చుపెట్టారనీ, ఆర్థికమంత్రి ఆ విందుకు హాజరైనారనీ, అట్టి ఆడంబరాలపై పన్ను విధించాలని ఆయన అన్నారు

రాష్ట్రాల్లో ఉపరిగ్రామాలను అదుపులో ఉంచాలనీ, రాజ్యాంగరీత్యా రాష్ట్రాలకు ఉన్నప్రతి అధికారాలు జారీచేయవచ్చునని ఆయన అన్నారు.

[illegible] శరణార్థుల వల్ల దేశం [illegible] ఎదుర్కొంటున్నదనీ [illegible] లోనాన్ని వివరించలేదని ప్రభుత్వం అనుసరించవలసిన నిర్ణయించడానికిఅనేఅవసరమనీ శ్రీ ఎస్. ఎన్. మిశ్రా అన్నారు. [illegible] సెలవులు [illegible] ఆయన అన్నారు.

[illegible] గల సభ్యులు శ్రీయుతులు [illegible] ఎస్. విద్యాలంకార్, [illegible] ప్రభుత్వ ప్రతిపాదనను ప్రశంసించారు.

అంతరిక్ష నగర నిర్మాణానికి తొలి మజిలీ సాల్యూట్

మాస్కో, జూన్ 9 (పి. టి. ఐ)
అంతరిక్ష పరిశోధనా కేంద్రం సాల్యూట్‌లో నుండి ముగ్గురు సోవియట్ అంతరిక్ష యాత్రికులు నేడు ప్రయోగాలు కొనసాగించారు

అంతరిక్ష నగరం నిర్మాణానికి "సాల్యూట్" కేంద్రం ప్రథమ మజిలీగా రూపొందగలదనీ, అంతరిక్షం నుండి భూమికి రాకపోకలకు ముఖ్యమైన మజిలీగా ఈ కేంద్రం క్రమేణా రూపొందగలదనీ అమెరికా ఉన్నట్టు [illegible] వివరాలలో ఈ ప్రయోగంపై పచ్చి సమాచారంలో సూచన ప్రాయంగా ఉన్న సమాచారం విశేషణ ద్వారా తెలిసినది.

సోయుజ్-11 అంతరిక్ష నౌకను అనుసంధానంచేసి సాల్యూట్ కేంద్రంలోకి ప్రవేశించిన వ్యోమగాములు నేడు యీ కేంద్రాన్ని భూమికి మరింత దూరంగా తీసుకొని వెళ్ళారు.

సాల్యూట్ కేంద్రం అంతరిక్షంలో కొన్ని సంవత్సరాలపాటు పనిచేస్తుందనీ ఈ కేంద్రాన్ని సందించి భూమినుండి పంపే పెట్టె అంతరిక్ష యానాలు అక్కడికివచ్చి యీ కేంద్రంచుట్టూ చేరుతాయనీ ఆ తరువాత ఇవన్నిటినీ రిపేరుతూ పంపేసలూ, బసనాలూ నిర్మిస్తారనీ అంతరిక్షంలో యీ విధంగా సమాదాయం ఏర్పరుకొంటుందని శాస్త్రజ్ఞులను దీర్ఘ పరిశీలనలు భావిస్తున్నారు

సోవియట్ రష్యా పచ్చేవారంలో మరికొన్ని అంతరిక్షనౌకలను ప్రయోగించనున్నట్టు తెలిసినది.

సాల్యూట్‌ను నేడు మరింత ఎత్తుకు పంపించడం ద్వారా ఈ కేంద్రం తిరిగి భూమి కక్ష్యలోకి ప్రవేశించి క్రిందకు దిగకుండా జాగ్రత్త చర్యలు గైకొన్నారు భూమిపై ప్రయోగ స్థావరంలో కలిగిన ఇంజనీరు ఈ సాల్యూట్ పరిశోధనా కేంద్రం కక్ష్యను సరిదిద్దినారు

దీనివల్ల సాల్యూట్ కక్ష్యను అవసరమైనప్పుడు సరిదిద్దవచ్చునని విదితమైనది "సాల్యూట్" లోని వ్యోమగాములు నేడు మళ్లీపొడుగా ఉత్సాహంగా ఉన్నారనీ చురుకుగా తమపని చేసుకుంటున్నారనీ ప్రయోగ స్థావరానికి అందిన సమాచారాన్నిబట్టి తెలిసినది.

పశ్చిమబెంగాల్‌లో రాష్ట్రపతి పాలన

న్యూఢిల్లీ, జూన్ 9
మధ్యప్రదేశ్‌లోని జీతుక్, దుర్, రాయిగఢ్, సర్గుజా జిల్లాలలో కొన్నిచోట్ల యుద్ధనియంత్రణ అత్యవసరమే అవసరాలు ఉన్నాయని లోక్‌సభలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు తెలిపారు.

నాంపల్లి రైల్వే స్టేషను, మలక్‌పేట ఓవర్‌బిడ్జి విస్తరణ పథకాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ జూన్ 9
నాంపల్లి రైల్వేస్టేషన్ పాత్‌పాలాన్ని పొడుగుచేయడానికి, పెరుగుతున్న ప్రయాణికుల అవసరాలకు తగ్గటుగా పరిశీలిస్తున్న ప్లాను చేయడానికి రైల్వేస్టేషనుకు అనుకొనిఉన్న ఎకరంన్నరలాన్ని రైల్వేవారికి అప్పగించడానికి రాష్ట్రప్రభుత్వం అంగీకరించినదని ఉపముఖ్యమంత్రి శ్రీ జి. వి. నరసింగరావు నేడు తెలిపారు

ప్రయాణికుల రద్దీ పెరుగుతుండటం వల్ల నాంపల్లి రైల్వేస్టేషన్ పాత్‌పాలాను పొడుగు చేయవలసి వస్తుందనీ అందుకు ప్లాను చేయడానికి రైల్వేయాజమాన్యం ఆలోచిస్తున్నదని ఉపముఖ్యమంత్రి పేర్కొన్నారు

నగరంలో మలక్‌పేట్ వద్దనున్న రైల్వే క్రాసింగ్ వద్ద ఓవర్ బ్రిడ్జి నిర్మించడానికి [illegible] ప్రయోగాలు పరిశీలనలో ఉన్నాయి [illegible] ప్రస్తుతం [illegible] ఆయన వివరించారని ఆయన తెలిపారు.

పెళ్ళిళ్ళ విక్రయాలకు సదుపాయం
30-6-71 వరకు
ప్రత్యేక తగ్గింపు
బనారస్ వెంకటగిరి ప్యూరోసిల్క్
షిఫాన్ చినాన్ చీరెలపైన
10% నుండి 20%
ఎండికకు పండలాడి రకములు గలవు
నేడే వచ్చివెళ్ళండి
ఫ్యాషన్స్
జంటనగరాల అత్యాధునాతనమైన షోరూమ్
లేడీ హైదరేర్డబ్ ఎదురు
చిక్కడపల్లి, ఫోన్: 38184, హైదరాబాద్
(A.A.)

పంచాంగం

గురువారం—జూన్ 10

స్వస్తిశ్రీ చాంద్రమాన విరోధికృత్ నామ సంవత్సర జ్యేష్ఠ కృష్ణ విదియ తిథి (తల్లివారు తొమిమిన) గం 4-14 నిం॥ల వరకు, తదుపరి తదియ మూల నక్షత్రం గం 4-28 నిం॥ల వరకు, తర్వాత పూర్వాషాఢ వర్జ్యం మధ్యాహ్నం గం 2-52నిం॥ల నుండి గం. 4-28 నిం॥ల వరకు

దినమంతయూ సర్వసాధారణముగా శుభము.

ఉదయము ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్పెక్యులేషన్‌కూ, క్రీడారంగ సంబంధ విషయములకూ, గృహవసతియందు మార్పులకూ వ్యాపార సంబంధ విషయములకూ శుభము

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకూ, గృహములు, భూములు కొనుగోలు చేయుటకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్పెక్యులేషన్‌కూ, క్రీడారంగసభలకు శుభము.

వ్యాపారరంగం:- వెండిబంగారములు, యథాతథముగా నుండును. నూనెలు, నూనెగింజలు, ప్రత్తి, జనపనార, స్టాకులు, షేర్ల ధర హెచ్చును.

ఆంధ్రభూమి

గురువారం, 10 జూన్ 1971

"ఎంతో కొంత, ఏదో విధాన, రాబట్టే" అభిలాష

యధాలాప ధోరణిలో ప్రధాని శ్రీమతి గాంధీ ఇటీవల-"ఎంతో కొంత, ఏదో విధాన, రాబట్టాలని ప్రతి మనిషీ అభిలషిస్తున్నాడు-" అన్నారు.

వాక్యాన్ని సందర్భం నుండి విడదీసినా, అపార్థానికి తావు లేకండా, ప్రసంగంలో చక్కగా యిమిడిన వాక్యమది;—స్వయం ప్రకాశ భాగ్యానికి నోచుకున్న వాక్యం;—నేటి జాతీయ ప్రేరణలను ప్రధాని ఒక్క వాక్యంలో వర్ణించారు.

"రాబట్టడం"-అనే మాటనుగమనించాలి;-భావంఅంతా అందులోనే ఉంది; సంపాదించడం కాదు—ఆర్జించడం ప్రసక్తిలేదు;-వాటికి, కేవలం రాబట్టడానికీ చాలా వ్యత్యాసం ఉంది.

పూర్వం ఎన్నడో బ్రిటిష్ సామ్రాజ్యవాద నాయకుడు చర్చిల్ యిలా అన్నాడట:—"స్వతంత్ర భారతదేశం మున్ముందు ఆవిర్భవిస్తే, కాంగ్రెస్‌పార్టీ పరిపాలకులు ఒక్కగాలి మినహా, సకల వస్తు సముదాయం మీదా పన్నులు విధిస్తారు."

కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ చవాన్‌గారు బనాయించిన బడ్జెట్‌ను పరికిస్తే చర్చిల్ జోస్యం చాలా వరకూ నిజమనిపిస్తున్నది.

ప్రభుత్వానికిసంబంధించినంతవరకూ."సంపాదన" "ఆర్జన" పదాలు వర్జించవు;-"ప్రభుత్వం" ఒక వ్యక్తికాదు;-అదొక అధికార శక్తి;-రూపరహిత శక్తికి సాకార ప్రతినిధులు పరిపాలకులు.

ప్రజలనుండి పన్నులు రాబట్టడం ప్రభుత్వంహక్కు;-తిరుగులేని హక్కును ఎలా వినియోగించినా భరించడం ఒక్కటే ప్రజల హక్కు: పన్నుల ప్రతిపాదనలను సవరించడానికీ, ఆమోదించడానికీ హక్కు పార్లమెంటుసభ్యులకు మాత్రమేఉంది -వారు ప్రజాప్రతినిధులు.-మెజారిటీ సభ్యులు సమ్మతించిన అనంతరం, జనబాహుళ్యం పన్నులు చెల్లించే తమ హక్కునువినియోగించితీరాలి:-అది నిర్బంధ బాధ్యత రూపంలో సంక్రమించిన "హక్కు"

ప్రజలనుండి "ఎంతోకొంత,-ఏదో విధాన"పన్నులు రాబట్టాలనే అభిలాషను ప్రభుత్వం హాయిగా నెరవేర్చుకుంటుంది.

అదే అభిలాష వ్యక్తులకూ, సంస్థలకూ, వర్తక వ్యాపారాల కంపెనీలకూ ఉంటుంది;-సంస్థలూ, కంపెనీలూ, వాణిజ్యవర్గాలూ, అనుసరించే పద్ధతులు వేరు;—చెల్లించవలసిన పన్నుల ఎగవేత ఒక విధానం;—దాన్ని "రాబట్టడం" అనవచ్చునాకూడదా?—వాళ్ళ దగ్గర నుండి కొంత ధనం రాబట్టాలని ప్రభుత్వం నిశ్చయిస్తే, అందులో కొంత మొత్తానికి వాణిజ్యవర్గాలు ఎగనామం పెడతాయి;-అంటే "పరోక్షరూపంలో" ప్రభుత్వం నుండి రాబట్టడమేగదా?;-విక్రయ పన్నుల ధరలు పరమదారుణంగా పెంచి, ప్రజల నుండి "ఎంతో కొంత" రాబటడం రెండవ పద్ధతి;.ఇవి స్థూలవిధానాలు;—"ఉప విధానాలు" చాలా ఉన్నాయి.

వాటిద్వారా సేకరించిన ధనం "ఆరన"కాదు;—"సంపాదన" అనలేకాదు;-సాంఘిక నీతినీ, జ్ఞానాన్నీ, ధిక్కరించి,"రాబటిన" ధనం;- అంతే.

ఇంక వ్యక్తుల సంగతి:-సూటిగా తస్కరణ. దగా, నమ్మక ద్రోహం, లంచం, సంఘసేవ. దేశసేవ. పేరుచెప్పి కొనసాగించే వంచన,.వీటి జాబితాఅనంతం;-ఒహానిధాల అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం రుణాలిచ్చి, గ్రాంటులిచ్చి, సహాయం చేస్తున్నది:. అటువంటి సదుపాయాలను వినియోగించుకుని ప్రభుత్వం నుండి అవలీలగా ధనాన్ని రాబట్టే పనీపాటులన్నారు

—ఏదో విధాన. ఎంతోకొంత, రాబట్టాలని నేడు ప్రతిమనిషీ అభిలషిస్తున్నా డని ప్రధాని విమర్శించారు.

అభిలాషను దేశమంతటా పెంచినదెవరు:-ప్రభుత్వమేకదా:-ఒకవంక సామ్యవాద సమాజ నిర్మాణ వాగ్దాన ప్రచారం;-మరొక వంక సామాన్యుడి జీవనాన్ని యమయాతనలకు గురిచేస్తున్న పన్నులూ, అధికధరలూ:-నంపన్నులకు అంతులేని ధనదాహం:-వాళ్ళను అదుపులోపెటే శక్తి ప్రభుత్వానికిలేదు:.కనీసం ప్రయత్నమైనా లేదు:- సామాన్య మధ్యతరగతి కుటుంబాలవారు నిత్యజీవనం గడవక భౌతికబాధలతో, మనోవ్యాధితో, కుంగిపోతున్నారు.

పెరుగుతున్న నిరుద్యోగం.-తరుగుతున్న ఆశలు.

చవాన్‌గారి పన్నుల ప్రతిపాదనలను సమర్థిస్తూ ఒకే ఒక బడ్జెటు ద్వారా సామ్యవాదసరళి సమాజాన్ని సాధించలేమని కేంద్ర మంత్రి ఒకాయన ప్రజలకు జ్ఞానబోధ చేశారు; అది నిజం;-ఐతే ఒకే ఒక బడ్జెటుతో విపరీతమైన ద్రవ్యోల్బణాన్నీ దుర్భర ధరలనూ, సులువుగా సాధించవచ్చునని రుజువు చేయడం దేనికి:-అధికాదాయవర్గాల వారిని శ్రీ చవాన్ మినహాయించలేదు;-అధిక సుంకాలు విధించారు:-ఐతే, శ్రీ భూతలింగం వ్యాఖ్యానించినట్లు ప్రయివేటు రంగం వారు ఆదాచేసి మిగుల్చుకున్న ధనంలో కొంత భాగాన్ని ప్రభుత్వానికి చెల్లించే,అదేపెట్టుబడులకు వినియోగిస్తేసత్ఫలితాలు వస్తాయి. ఖర్చుచేస్తే వృథా అవుతాయి;- ప్రయివేటు రంగంలో [illegible] అంతర్హితమై ప్రవహిస్తూనేఉన్నది:. అందువల్లనే ఆర్థికరంగం అస్వస్థంగా తయారైంది:.బ్లాక్ మార్కెట్ తృప్తిపరుచుకున్న ఆర్థిక బాధితులకు నైతికపాపకరం ఉన్నా, అసంతృప్తి ఉపశమించలేదు:.నుంకిభారంపెచ్చుందిగనుక;-"ఏదో విధాన ఎంతోకొంత"—నంమంనుండి వసూలు చేయడానికి ప్రయత్నిస్తున్నారు

ఒకే ఒక బడ్జెట్‌తో సామ్యవాద సమాజం ఆవిర్భవించదు;-సరే ఎన్ని బడ్జెట్లు కావాలి?

1954లో ఆవడి [మద్రాసు] కాంగ్రెస్ మహాసభలో "ప్రజాస్వామ్య సోషలిజా"న్ని దేశానికివాగ్దానంచేశారు అగ్రకాంగ్రెస్ నాయకులు;-ప్రస్తుతం 1971.

నాటినుండి నేటివరకూ కేంద్రబడ్జెట్ల సంఖ్య ఎంత?

సామ్యవాదం సంగతి అటుంచుదాము;.కనీసం సాంఘిక న్యాయం కూడా రానురాను అదృశ్యమవుతున్నది

దేశసంపద పెరిగింది;-వస్తూత్పత్తికిలోటులేదు;-తృష్ణా నిరాశా. అనంతృప్తీ.-అన్నీ పెచ్చిపోతున్నాయి అర్థాంతర-ఎన్నికలలో శ్రీమతి గాంధీగారి నినాదాలు జనావళి చెవుల్లో యింకా గింగురుమంటున్నాయి:-బడుగువర్గాలకు అణుమాత్రమైనా సహాయం రాలేదు;-మీదు మిక్కిలి బాధలు ఎక్కువవుతున్నాయి

సమ్మెలను అణచివేయగల్గుచును:-అర్భకవర్గాల అసంతృప్తినీ. అశాంతినీ, కన్నీళ్ళనూ అణచివేయడం ఎవరితరం?-పరిపాలకులు తమ అధికారబలాన్ని వినియోగించి ద్రవ్యోల్బణాన్నీ,అధిక ధరలనూ గట్టిగా అణచివేయరాదా?-అవి రెండూ క్రూర నియంతపలె పరిమితాదాయ వర్గాలవారిని హింసిస్తున్నాయి.

ఆర్థికరంగంలో అగ్రకులాలవారు [ఆర్థిక కులం] అవలీలగా ఒక క్షణంలో లక్షలు రాబట్టుకుంటున్నారు:.ఆర్థిక నిమ్న కులాల వారికి బాధగా ఉందదా?

పదవులు నిర్వహించినమాన్యులలో చాలామంది అక్రమ విధానాలననుసరించి, ధనం రాబట్టారని ఆరోపణలు, దర్యాప్తులు విచారణలు. "కమిషన్"ల నియామకాలు.

ఆలంబనలూ, విశ్వాసాలూ, అన్నీ నశించిన సమాజంలో, బాధానర్పదష్టులకు సామ్యవాదనినాదాలు మినహాసాంఘిక న్యాయం దొరకని వాతావరణంలో. "ఏదో విధాన.ఎంతోకొంత రాబట్టా"లని ఆరాటపడేవారి సంఖ్య పెరగడం సహజం, అనివార్యం:.శోచనీయ స్థితికి చికిత్సఒక్కటే; పరిపాలకులు తమ విలాసమయ జీవన విధానాన్ని విడనాడి. సాంఘిక బాధ్యతలు గుర్తెరిగి, సామాన్య జీవిత విలువలను పాటి చాలి,-అవసరాశవాదుల పెరుగుదలకు "కుటుంబ నియంత్రణ" పథకాలు అమలుజరిపి,జీవనానికి ఆసరా కోరుతున్న వారికి చేయూతనివ్వాలి:—అలాకాకపైస సామ్యవాద సౌందర్యాన్ని నినాదాలద్వారా వర్ణించడంకంటె, కనీసం సంక్షేమ పథకాలనుచిత్తశుద్ధితో అమలుజరిపితేఅంతేచాలును;-పదవులను తాము ఆరాధిస్తూ. తమర్పు ప్రజలు ఆరాధించాలని పరిపాలకులు అభిలషించి, అలా వదలకుండా కొలదీ దేశంలో సాంఘిక, రాజకీయ విలువలు యింకా క్షీణింపుతూనే ఉన్నాయి. "ఎంతోకొంత ఏదో విధాన రాబట్టాల"నే అభిలాష ప్రతివ్యక్తినీ ఆవహించి, జాతీయ సంస్కృతిగా పరిణమిస్తుంది.

కామారెడ్డిలో సాయం ప్రాచ్య పాఠశాల ఏర్పాటుకు యత్నాలు

కామారెడ్డి, జూన్ 9

నిజామాబాద్ జిల్లా కామారెడ్డిలో ఈ విద్యా సంవత్సరం నుండి సాయం ప్రాచ్య పాఠశాలను ప్రారంభించడానికి ప్రయత్నాలు చురుకుగా సాగుతున్నాయి.

ప్రాచ్య విద్యా పరిషత్తు వారి ఆధ్వర్యంలో నడిచే ఈ పాఠశాలలో అధికారులు అనధికార వర్తకులు,అర్హులైనమూడు 10 వేలు-వాయిల వరకు విరాళాలు వసూలు చేశారు. మరో 20 వేలువసూలు చేయాలని ప్రయత్నాలు చేస్తున్నారు. నిజామాబాద్ జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ కె ఆర్. రాజారెడ్డి కళాశాల తరగతులను తాత్కాలికంగా సానిక ఉన్నత పాఠశాలలో నడపడానికి అనుమతి ఇచ్చారు.

పరిషత్తు కార్యదర్శి ఉస్మానియా విశ్వవిద్యాలయం రిజిస్ట్రారును విద్యాశాఖ డైరెక్టరును కలుసుకొని కళాశాలకు అనుమతి నీయవలసిందిగా దరఖాస్తులు పెట్టారు వారం పదిరోజుల్లో అధికారులు కామారెడ్డిని సందర్శించనని తెలుస్తున్నది

నిజామాబాదు. అదిలాబాదు మెదకు జిల్లాలలో ఇంతవరకు ప్రాచ్యకళాశాలలు లేక పోవడంవల్ల కామారెడ్డిలో ప్రారంభించే యీకళాశాల ముగు జిల్లాల వారికి చాలా ఉపయోగకరంగా ఉంటుందనడంలో సందేహంలేదు

స్థానికఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ జె కొండలరావు ప్రస్తుతం కళాశాలలో ప్రవేశం కోరే విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. కళాశాలకు ప్రిన్సిపాల్‌నూ లెక్చరర్లనూ నియమించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

గిసీలో భారత నూతన రాయబారి నియామకం

న్యూఢిల్లీ, జూన్ 9

పూర్వం సైగాన్‌లో భారత దౌత్యప్రతినిధిగా పనిచేసిన శ్రీ శ్యాంసుందర్‌నాథ్ గిసీలో భారత రాయబారిగా నియమితులయ్యారు. ఇంతకుముందు ఈ పదవిలో శ్రీ జ్ఞాన్ శంకర్ పనిచేశారు

శ్రీ శ్యాంసుందర్‌నాథ్ తమ నూతన పదవీ బాధ్యతలు త్వరలో స్వీకరిస్తారని అశిస్తున్నారు.

13న వేములవాడలో 'సమతా దీపాలు' గ్రంథావిష్కరణ సభ

వేములవాడ, జూన్ 9

శ్రీ బొప్పరట్ల చంద్రమౌళి రచించగా సాహితీ మిత్ర బృందం ప్రచురించిన "సమతాదీపాలు"అన్న ఖండకావ్యాన్ని ఈ నెల 13వ తేదీ ఆదివారం నాడు స్థానిక గోకుల్ టాకీసు ఆవరణలో శ్రీ కోరోజు నారాయణరావు ఆవిష్కరిస్తారు.

వార్తా సంస్థలను కార్పొరేషన్‌గా మార్చే విషయంపై పరిశీలన

లోక సభలో సమాచారశాఖ మంత్రి శ్రీమతి నందినీ శతపథి వివరణ

న్యూఢిల్లీ, జూన్ 9 (యు.ఎన్ ఐ)

రెండు ఇంగ్లీషు, రెండు హిందీ అఖిల భారత వార్తా సంస్థలను కార్పొరేషన్‌గా మలకొల్పాలని ప్రభుత్వాన్ని కోరుతూ భారత వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య ఆమోదించిన తీర్మానం పరిశీలనలో ఉన్నదని కేంద్ర సమాచార, ప్రసార శాఖ సహాయ మంత్రి శ్రీమతి నందినీ శతపథి నేడు లోక్‌సభలో తెలియజేశారు

ఈ వార్తా సంస్థలు స్వతంత్ర సంస్థలుగా పనిచేస్తున్నాయని ప్రభుత్వానికి వీటిపై ఏ విధమైన అజమాయిషీ లేదని ఆమె శ్రీ కె సి పాండే ప్రశ్నకు సమాధానంగా చెప్పారు

"ఈసంస్థలు ఏమిచేయాలో ఏమిచేయగూడదో ప్రభుత్వం ఆదేశించజాలదు" అని ఆమె వివరించారు.

ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య తీర్మానంపై ఎప్పటికి నిర్ణయం గైకొంటుందో తెలియజేయాలని శ్రీ నరోత్ ప్రసాద్ కోరారు.

"ఈ విషయంలో నిర్ణయం తీసుకొనేందుకు యత్నిస్తాం" అని మాత్రమే శ్రీమతి శతపథి తెలిపారు.

పి. టి. ఐ. సమాచారభారతిల నిర్వహణ విషయంలో అనేక అవకతవకలు నిధుల దుర్వినియోగం జరిగినట్టు వచ్చిన ఆరోపణలు ప్రభుత్వానికి తెలుసా అని శ్రీ ఎస్. ఎం. బెనర్జీ ప్రశ్నించారు.

ప్రభుత్వం ఈ ఆరోపణలను తప్పక పరిశీలిస్తుందని ఈ విషయంలో గైకొనగల చర్యగూర్చి యోచిస్తుందని శ్రీమతి శతపథి తెప్పారు.

పెద్ద పెటుబడిదారుల పలుకుబడిక్రింద ఉన్న వార్తాపత్రికల యజమానులు ఈ వార్తా సంస్థలపై అజమాయిషీ వహిస్తున్నారన్న విషయం ప్రభుత్వానికి తెలుసా అని శ్రీ ఎ ఎస్. విద్యాలంకార్ ప్రశ్నించారు

కొన్ని పెద్ద వార్తాపత్రికలకు ఈ వార్తా సంస్థలలో షేరుఉన్నట్టు తనకు తెలుసునని శ్రీమతి శతపథి సమాధానం మిచ్చారు.

పి. టి. ఐ, యు. ఎన్. ఐ వార్తా సంస్థలు స్వతంత్రసంస్థలుగాతయారై ప్రజలకు సరైన సమాచారం అందజేయడం లేదని శ్రీ ఆర్ కె సిన్హా అన్నారు.

అందువల్ల ప్రజలకు సరైనసమాచారం అందడానికి ప్రభుత్వం వీటిని ప్రత్యేక కార్పొరేషన్లుగా రూపొందించి స్వతంత్ర దృక్పథం కల జర్నలిస్టులకు వాటి నిర్వహణ బాధ్యత అప్పగిస్తుందా?

"వీటిని కార్పొరేషన్‌గా మార్చే విషయం పరిశీలనలోఉన్నదని చెప్పానుగదా దానిపైనిర్ణయం తీసుకునేటప్పుడు సభ్యుడు చేసిన సూచనలను దృష్టిలోనికి తీసుకుంటాం" అని శ్రీమతి శతపథి అన్నారు

భారత్ సేవక్ సమాజ్ వ్యవహారాలదర్యాప్తునకు సంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, జూన్ 9

భారత్ సేవక్ సమాజ్ తాలూకు వ్యవహారాల విషయమై దర్యాప్తు జరిపేందుకు భారత ప్రభుత్వం న్యాయమూర్తి శ్రీ జె ఎల్ కపూర్ నాయకత్వాన దర్యాప్తు చేసిన ఏకసభ్య సంఘం ఈనెల 14వ తేదీ నుంచి 19వ తేదీ వరకు జైపూర్‌లో సమావేశం అవుతుంది.

ఈ సంఘానికి తమ సాక్ష్యం అందజెయగోరే వారు జైపూర్‌లోని సర్క్యూట్ హౌస్‌లో ఈ సంఘ కార్యదర్శి శ్రీ సి. వి. శ్రీనివాసన్‌తో సంప్రదించవలసి ఉంటుంది.

రాళ్ళతో కొట్టి టక్కు డ్రైవర్ వధ

రాయ్‌పూర్, జూన్ 9 (పి. టి. ఐ)

దుర్గ్‌జిలాలోని కార్తా సమీపంలో కలపాండ్ గ్రామం వద్ద గ్రామస్తులు ఇద్దరు ట్రక్కు డ్రైవర్లను రాళ్ళతో కొట్టి చంపారు. ఈ సంఘటన నిన్న జరిగినదని ట్రక్కు డ్రైవర్లు ఆగ్రమంలోని హోటల్‌లో ఒక వ్యక్తిని కొట్టగా గ్రామస్తులు అడ్డుపడ్డారట. దానితో డ్రైవర్లు కత్తులు దూయగా జనం చెలరేగి వారిని రాళ్ళతో కొట్టి చంపారు.

ప్రోటోన్స్, న్యూట్రోన్స్ అవిచ్ఛిన్నమైనవి కావని నిరూపణ

స్టాన్‌ఫోర్డ్ (అమెరికా) జూన్ 9 (ఎ పి) అణువులో సూక్ష్మాతి సూక్ష్మమైన భాగాలుగా పరిగణింపబడుతున్న ప్రోటోన్స్, న్యూట్రోన్స్‌కంటే కూడా సూక్ష్మమైన అణువిధానాన్ని కనిపెట్టామని స్టాన్‌ఫోర్డ్‌లినియర్ యాక్సిలరేటర్ సెంటర్‌లో అణు విచ్ఛిత్తియంతంలో పరిశోధనలు సాగిస్తున్న శాస్త్రజ్ఞులు ప్రకటిస్తున్నారు. వాటికి "పార్టన్స్" అని నామకరణం చేశారు

ఈ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ వోల్ఫ్‌గాంగ్ పాన్‌ఫ్స్కీ, మసాచుసెట్సు టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన డాక్టర్ హెన్రీ కెండాల్ ఈ విషయాన్నిగురించి ఒక వ్యాసం ప్రచురించారు

ప్రోటోన్స్, న్యూట్రోన్సను విభజించలం సాధ్యంకాదని ఇదివరకు ఒక భావన ఉండేది కాని వాటిపై 210 కోట్ల ఎలక్ట్రాన్ వోల్ట్ శక్తిగల కిరణాలను ప్రసరింపజేసి నట్లయితే వాటి విచ్ఛిత్తి సంభవించి "పార్టన్స్" ఏర్పడుతాయని అందులో వ్రాశారు

కొండశీకులకోసం న్యూజిలాండ్ నుండి అత్యవసర సహాయం

వెల్లింగ్టన్, జూన్ 9 (రాయిటర్)

తూర్పు బెంగాల్ కొండశీకులలో కలరా వ్యాధిని నిరోధించడానికై న్యూజిలాండ్‌లోని సహాయక సంస్థలమండలి అత్యంతాకళ్ళమైన కలరా నిరోధక ఔషధాలను వెంటనే మనదేశానికి పంపనున్నది.

న్యూజిలాండ్ విమానయాన సంస్థ, ఎయిర్ ఇండియాసంస్థలద్వారా వీటిని మన దేశానికి తరలిస్తారు.

బెల్జియం సహాయం

బ్రస్సెల్స్ తూర్పు బెంగాల్ అంతర్యుద్ధంలోని బాధితులకు కలరా వ్యాధికి గురైన కొండశీకులకు సహాయం చేసే నిమిత్తం బెల్జియం సుమారు 3 కోట్ల రూపాయలు కేటాయించింది.

ఐక్యరాజ్యసమితి సహాయక సంస్థల ద్వారా వీటి పంపిణీకి యత్నిస్తున్నట్లు బెల్జియం విదేశీయాంగమంత్రిత్వశాఖ ప్రకటించింది.

సమితిద్వారా 23 కోట్ల మేర బంగ్లాదేశ్ శరణార్థులకు సహాయం

జనీవా, జూన్ 9 (రాయిటర్)

భారతదేశంలోని బంగ్లాదేశ్ శరణార్థులకు ఐక్యరాజ్యసమితిద్వారా వివిధదేశాలు అందజేసే సహాయం 3వ మిలియన్డాలర్లు (23 కోట్ల 40 లక్షల రూపాయలకు) పెరిగినట్టు నిన్న ఇక్కడ అధికారికంగా ప్రకటించారు

అమెరికాతోసహా మరో ఆరు దేశాలు శరణార్థులకు సహకరించడానికైముందుకు వచ్చినట్టు శరణార్థుల పునరావాసానికి సంబంధించిన ఐక్యరాజ్యసమితి హైకమిషనర్ చెప్పారు. అమెరికా అన్ని దేశాలకంటె హెచ్చుభాగం అంటే 15 మిలియన్ డాలర్లు (వదికోట్ల 80 లక్షల రూపాయల) మేరకు సహాయాన్ని అందజేసినది.

బంగ్లాదేశ్ శరణార్థుల సహాయార్థమై ఫ్రాన్సు, జపాను బ్రిటన్, హాలండు, స్పెయిన్ దేశాలు విరాళాలు అందజేసినట్లు ఆ హైకమిషనర్ తెలిపారు.

అత్యవసర సహాయ కార్యక్రమాలకింద ఫ్రాన్సు 4 లక్షల 58 వేల డాలర్లు విలువ్యం కొనుగోలుకై జపాను 25 లక్షల డాలర్లు, ఆహార ధాన్యాల కొనుగోలుకు బ్రిటన్ 18 లక్షల డాలర్ల మేరకు సహాయాన్ని అందజేసినది. దీనిలో ఇంతవరకు బ్రిటన్ 48 లక్షల డాలర్ల మేరకు సహాయాన్ని అందజేసినది.

ఆహార పదార్థాలు, మందులు, కొంత నగదు రూపేణా మొత్తం 4,28,700 డాలర్ల మేరకు హాలండు సహాయాన్ని అందజేస్తుంది. స్పెయిన్ 4900 డాలర్ల అరిక సహాయం చేస్తుంది

డెన్మార్క్, నార్వే, స్వీడన్, పోర్చుగాల్ ఐరోపాండుదేశాల ప్రభుత్వాధికారులువచ్చి సంక్రమిణరంగాలు స్టాక్‌హోమ్‌లో సమావేశమై శరణార్థులకు ఏ రూపంలో సహాయాన్ని అందజెయాలనే విషయంపై చర్చిస్తారని హైకమిషనర్ తెలిపారు.

కలరత్తాకు మందుల సరఫరా

శరణార్థులకు అత్యవసర వైద్య సహాయం క్రింద 912టన్నుల మందులు కల ఒక 'యూనిసెఫ్' విమానం కాలెస్ హేగ్ నుండి నేడు కలకత్తా చేరుకుంది

మందులు, టెస్టుట్యూబులూ, సిరంజీలు, నూరులు, ఖ్యాంతేంట్ తదితర సామగ్రితో నిండిన 8వ విమానం విమానంలో తరలింపు

శరణార్థుల పునరావాసం వ్యవహారాలకు సంబంధించిన సమితి హైకమిషనర్ సమన్వయం మేరకు ఐక్యరాజ్యసమితి అత్యవసర సహాయ కార్యక్రమాలలో భాగంగా ఈ మందులను సరఫరా చేసారు.

1500 మందుల పాకెట్లతోకూడిన ఒక రాయల్ ఏయిర్ ఫోర్స్ విమానం కూడా నేడు కలకత్తా చేరుకుంది.

సహాయక పదార్థాలతో కూడుకున్న మరో విమానం ఫ్రాంక్‌ఫర్ట్‌నుండి దండం విమానాశ్రయానికి నేడు రావలసి ఉంది.

శరణార్థులలోసం ఆస్ట్రేలియాప్రభుత్వం ప్రకటించిన విరాళంలో మొదటి విడత సహాయంగా సిడ్నీ నుండి వచ్చే విమానంలో సహాయక పదార్థాలను నేడు కలకత్తాకు తెచ్చారు. మరోవిమానంలో పశ్చిమ జర్మనీ రెడ్‌క్రాస్ సంస్థ అందజేసిన నాలుగున్నర లక్షల రూపాయలు విలువ చేసే అత్యవసర సహాయక పదార్థాలను కొని తెస్తుంది.

మరో 42 లక్షల రూపాయల మేరకు ఆస్ట్రేలియా సహాయం

ఇంతకుముందు ప్రకటించిన 42 లక్షల రూపాయలకు తోడుగా కలరా సోకిన బంగ్లాదేశ్ శరణార్థుల సహాయార్థమై మరో 42 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయడానికై ఆస్ట్రేలియా ప్రభుత్వం తన సంసిద్ధతను తెలియచేసింది.

ఆస్ట్రేలియానుండి నేడు కలకత్తాకు చేరిన విమానంలో 3 లక్షల 50 వేల ఇంజెక్షన్ మందులు కలరా నిరోధక ఔషధాలు ఉన్నాయి.

బంగ్లాదేశ్ శరణార్థుల కోసమై అమెరికా ప్రకటించిన 15 మిలియన్ డాలర్ల సహాయంలో భాగంగా 10 మిలియన్ డాలర్ల మేరకు ఆహార పదార్థాలు సరఫరా చేయడమే కాకుండా ఐదు మిలియన్ డాలర్లు నగదు రూపేణా అందజేస్తుంది.

నీటిబిల్లుల వసూలుకు కౌంటరు

హైదరాబాద్, జూన్ 9

హైదరాబాద్ వాటర్‌వర్క్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఒక ప్రకటనలోనన్నారు, వాటర్ వర్క్స్ ప్రధానకార్యాలయం నారాయణగూడ, బార్కిలాగుడువద్దగల ఉపకార్యాలయాలలో నేటినుంచి నీటిపన్ను వసూలు చేయడానికి కౌంటర్లు తెరువబడినాయని తెలిపారు పరిపాలనాఇబ్బందుల దృష్ట్యా వివిధ స్థలాలలో వివిధ అరీకులలో పని చేయు సబ్-కౌంటర్లు మూసివేయబడినాయి. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి నీటిపన్నులను వెంటనే చెల్లించవలసిందిగా కోరబడుతున్నారు,

విద్యుచ్ఛక్తివాడకంపట్ల రైతుల విజ్ఞప్తి

ఆర్యా,

దేశ ఆర్థికాభివృద్ధికి వ్యవసాయం వెన్నెముకవంటిది. ఇప్పటికేమనదేశంలో వ్యవసాయరంగం చాలావెనుకబడిఉన్నది. ఈ సమయంలోనే మన రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ పనులకై వినియోగించుకుంటున్న విద్యుచ్ఛక్తి రేట్లను హెచ్చించే నిర్ణయములో ఉన్నట్లు పత్రికల ద్వారా తెలుస్తున్నది. సామాన్య వ్యవసాయదారులు ఈ విధమైన రేట్లు హెచ్చింపువల్ల విద్యుచ్ఛక్తి వినియోగించుకునే స్తోమత చాలక మామూలు పాతపద్ధతులనే అవలంబించవలసి వస్తుంది. దీని ఫలితంగా వ్యవసాయాభివృద్ధికి రంగం కలిగే ప్రమాదం ఏర్పడుతుంది

రాష్ట్రంలోని వ్యవసాయము బహుముఖ అభివృద్ధి చెందడానికై విద్యుచ్ఛక్తి రేటును యదాతథంగా ఉంచుతూ వ్యవసాయదారులు అధికంగా విద్యుచ్ఛక్తిని వినియోగించుకుని సేద్యాభివృద్ధికి ప్రోత్సాహము కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము.

ఎస్. మహీపాల్ రెడ్డి

ఎస్. వెంకటరెడ్డి

వర్గగోపులారం

మెదక్ జిల్లా

* * *

నిర్మల్-గా పల్లిమధ్య బస్సుల ఆవశ్యకత

ఆర్యా!

నిజామాబాద్‌నుండి గాదేపల్లిగ్రామానికి ఆర్. టి. సి. వారు బస్సులు నడుపుతున్నారు. ఈ రెండు గ్రామాలకు మధ్యనుండన్న చిన్నచిన్న గ్రామాలకు చెందిన స్టేజీలలో దిగే ప్రయాణీకులను బస్సులలో తీసుకోవడంలేదు. డైరెక్టు ప్రయాణీకులకు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చి తీసుకుంటున్నారు. దీనివల్ల ప్రక్క గ్రామాలకువెళ్ళే ప్రయాణీకులు బస్సులుఉండి ప్రయాణం లేక నడిచి వెళ్ళుతున్నారు. నిర్మల్‌కు వెళ్ళే ప్రయాణీకులుకాలినడక బాల్‌కొండ వరకువెళ్ళి అక్కడనుండి ప్రయాణం చేయవలసి వస్తున్నది.

ప్రయాణీకుల బృందాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్మల్‌నుండి గాదేపల్లి గ్రామానికిబస్సు.

"హైదరాబాద్" అజ్ఞాత చరిత్ర పుటలు

ఆర్యా,

మీరు "ఆంధ్రభూమి" దిన పత్రికయందు ప్రతి ఆదివారం "హైదరాబాద్ అజ్ఞాత చరిత్ర పుటలు" అన్న శీర్షికతో ప్రచురించుచున్న వ్యాసాలలోని హృదయ విదారక సంఘటనలను చదువుచున్నంతసేపు మా హృదయాలో ఎన్నో బాధలు ప్రస్ఫుటీకరిస్తున్నాయి. మరువరాని విషాద గాథలు మా హృదయాలలో ముద్రితమవుతున్నాయి. "రజాకార్లు" హింసాయుత చర్యల గూర్చి కొంతవరకు వినినవారమే గాని నిజాం ప్రభుత్వ కుట్రలను గూర్చి తెలియని మాకు రహస్య, యదార్థ విషయాలు వెలికితీసి ఆనాటిప్రభుత్వహృదయ రహిత కృత్యాలను యీ తరాల వారికి తెలియ చేయుచున్న మీకు మా కృతజ్ఞతాభివందనములు. రజాకార్లు అమాయకపు స్త్రీలను మాన భంగం చేయుట, తమకు వ్యతిరేకులయిన ప్రజలను నిర్దాక్షిణ్యంగా హతమార్చుటను చూచి సహింపలేనిఅనేక మంది పీడులు తమకు తాముగా ఎదిరించి ప్రాణాలను విడిచి తమ దేశభక్తిని, జాతీయతను ప్రకటించుకున్నారు వారి నిష్కళంక దేశభక్తి వర్ణింపనలవి కానిది. అట్టి దేశభక్తులు ఆత్మలకు శాంతి కలుగుగాక! నిజాం ప్రభుత్వ పాలనపై అయిష్టత ప్రకటించి స్వాతంత్ర్య భారతదేశంప్రభుత్వంలో "హైద్రాబాద్ రాష్ట్రం" విలీనం చేయాలని శాయశక్తుల ప్రయత్నించి జైలుపాలైన వీరులకు స్వతంత్ర భారత ప్రభుత్వము జీవనసమారం చూపించక అనాదులను చేయుట విచారించవలసిన విషయం

ఈనాడు "బంగ్లాదేశ్" లోని పాకిస్తాన్ సైనిక ముష్కరుల విద్రోహ చర్యలు, మానవత్వాన్ని విస్మరించిన అమానుష కృత్యాలు ఆనాటి నిజాం ప్రభుత్వ నీచ కృత్యాలను జ్ఞప్తికి తెస్తున్నవి.

నిజాం ప్రభుత్వ కుట్రలను ప్రజలకు తెల్పుటకై సహాయపడిన శ్రీయుతులు రాజిరెడ్డి, నర్సయ్య, మహమ్మద్ యాకుత్ అలీ గార్లకు మా హృదయ పూర్వక అభినందనలు. 1948లో నిజాం ప్రభుత్వ జులుంను సుస్పష్టముగా మా ముందుంచుతున్న మీకు, మీ ద్వారా రచయిత శ్రీ

రాష్ట్రంలోని సన్నకారు రైతుల అభివృద్ధి పథకాల అమలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 9

కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యాన రాష్ట్రంలో ప్రారంభించిన 8 సన్నకారు రైతుల అభివృద్ధి పథకాలు సంతృప్తికర మైన పురోభివృద్ధిని సాధించాయి.

సన్నకారు రైతులకు రుణసౌకర్యాలను కలిగించేందుకై 67కోట్ల ఐదు లక్షల రూపాయల వ్యయంతో కూడుకున్న దేశంలోని మొత్తం 45 పథకాలలో భాగంగా మన రాష్ట్రంలోని నల్లగొండ, శ్రీకాకుళం, కడప జిల్లాలలో మూడు పథకాలను ప్రారంభించారు.

గ్రామీణ కార్యక్రమాల డైరెక్టరు, రాష్ట్రంలోని ఈ పథకాల నిర్వహణాధికారి శ్రీ వి కె శ్రీనివాసన్ పత్రికల వారితో మాట్లాడుతూ నిన్నటి సంవత్సరాల పాటు కొనసాగే రాష్ట్రంలోని ఈ పథకాలను 1970 డిసెంబర్ మాసంలో ప్రారంభించినట్లు చెప్పారు.

నల్లగొండ, విశాఖపట్నం జిల్లాలను పరగతి రైతులు, వ్యవసాయ కార్మికుల సహాయకపథకంక్రింద కి తీసుకున్నట్లు ఆయన తెలిపారు

నల్లగొండజిల్లాలోని ఈ పథకానికి 88 లక్షల 80 వేల రూపాయల గ్రాంటుతో సహా మొత్తం ఆరుకోట్ల 78 లక్షల రూపాయలు కేటాయించినట్లు ఆయన తెలిపారు. ఈ పథకం ద్వారా చీపురుపల్లి, బొబ్బిలి, పార్వతీపురం సాలూరు. శ్రీకాకుళం తాలూకాలలోని మొత్తం యాభై వేలమంది సన్నకారు రైతులకు పంటల రుణాలుగా, పశువుల త్రవ్వకానికి, ఆయిల్ ఇంజన్లు ఇక్కడ మోటారుల కొనుగోలుకు, కూర వెంపకానికై రుణాలు ఇస్తారు.

భద్రాపురంలోని పాల ఉత్పత్తికి చెందిన మొత్తం 235 మంది రైతులకు విజయనగరంలోని కేంద్ర బ్యాంకు లక్షా 27 వేల రూపాయల మేరకు రుణాలు పంపిణీ చేసి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకై తనఖా బ్యాంకు ద్వారా పలో 84 యాభైవేల రూపాయల మేరకు రుణం అందజేయటానికైనిర్ణయించినట్లు ఆయన తెలిపారు. ఆంధ్రా బ్యాంకుద్వారా పన్నెండు లక్షల రూపాయల మేరకు వ్యక్తిగతరుణాలు అందజేయాలనికూడా నిర్ణయించినట్లు ఆయన వివరించారు

కోటి 11 లక్షల రూపాయల గ్రాంటుతో సహా నాలుగు కోట్ల 61 లక్షల రూపాయల వ్యయంతో కూడుకున్న కడపజిల్లా పథకం ద్వారా మొత్తం 48,600మంది రైతులకు రుణ సదుపాయాలు కలుగుతాయి.

భూమిసాగుకు నీరు చేయడం, బావుల త్రవ్వకం, కూరగాయల పెంపకం, పెద్దల కొనుగోలుకై ఈ రుణాలు మంజూరు చేస్తారు.

ఈ పథకం క్రింద ఇతరపరకు మొత్తం 60గ్రామాలలోని రైతుల జీవితాను నిర్దేశం చేసి ఆర్థిక సహాయాన్ని అందజేసే వివిధ సంస్థలకు పంపించినట్లు ఆయన వివరించారు.

సన్నకారు రైతుల అభివృద్ధి పథకం అమలుకు కృషిచేసేందుకు వీలుగా రాష్ట్ర కేంద్ర సహకార భూమితనఖా బ్యాంకు ఒక అదనపు ప్రాంతీయాధికారిని నియమించినట్లు శ్రీనివాసన్ చెప్పారు.

విజయవాడ–ముదాసు రెలుమార్గంవిద్యుదీకరణ

నాలుగవ ప్రణాళికలో అమలు

న్యూఢిల్లీ, జూన్ 9 (యు ఎన్ ఐ)

భారత రైల్వేలోని ఐదు సెక్షన్లలో మొత్తం 1750 కిలోమీటర్ల మేర రైలు మార్గం విద్యుదీకరణ పథకాలను నాలుగవ ప్రణాళికా కాలంలో చేపట్టడానికిఅనుమతించినట్లు నిన్న లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ రైల్వేలమంత్రి శ్రీ కె. హనుమంతయ్య వెల్లడి చేశారు.

ఈక్రింది ఐదుసెక్షన్లలో రైలు మార్గం విద్యుదీకరణ కార్యక్రమం జరుగుతుంది.

విజయవాడ–ముదాసు: 484 కిలోమీటర్లు, తుండ్లా–ఢిల్లీ: 292 కిలోమీటర్లు, జాంసూరా–హల్దియా: 69 కిలోమీటర్లు, వాల్టేర్–కిరాండుల్: 471 కిలోమీటర్లు, విరార్–సబర్మతి: 442 కిలోమీటర్లు.

సాంఘిక సంక్షేమ మండలి నిరర్థకమని లోక్‌సభలో విమర్శ

న్యూఢిల్లీ, జూన్ 9 (పి.టి.ఐ)

సాంఘిక సంక్షేమ మండలి సొసైటీ మహిళల "క్లబ్" వంటిదని గ్రామీణ ప్రాంతాలవారికి దానివల్ల ఏమాత్రం ప్రయోజనం లేదనీ, దానిని రద్దుచేయడం మంచిదని అధికారకాంగ్రెస్ సభ్యుడు శ్రీచంద్రశేఖర్ నిన్న లోక్‌సభలో అన్నారు.

సంక్షేమ వ్యవహారాలుచూసేఉపమంత్రి శ్రీపతి సుశీలరోహత్‌గీ కారణాలు చెప్పమని కోరారు.

దీనిపై ఒక సభ్యుడు "ఆయన(చంద్రశేఖర్) బ్రహ్మచారి" అన్న కారణం చెప్పారు.

మొహంజోదారో అవశేషాలు నాశనమయ్యే ప్రమాదం

పాక్ అధికారుల నిర్లక్ష్య వైఖరిపై డాన్ పత్రిక విమర్శ

న్యూఢిల్లీ, జూన్ 9 (యు.ఎన్.ఐ)

మొహంజోదారో చారిత్రక అవశేషాలు నెమ్మదిగా ధ్వంసమైపోతున్నాయని, జాగ్రత్త చర్యలు గైకొనకపోతే త్వరలోనే పూర్తిగా నాశనమైపోయే ప్రమాదం ఉన్నదని కరాచీ నుండి వెలువడే 'డాన్' పత్రిక ప్రకటించింది.

మొహంజోదారో ప్రస్తుతం పాకిస్తాన్‌లో ఉన్నది

చారిత్రక అవశేషాలను భద్రపరచడం పట్ల అధికారులు అవలంబిస్తున్న "నిర్లక్ష్య వైఖరిని" ఈ పత్రిక తీవ్రంగా విమర్శించింది. ఇందుకోసం యునెస్కో మంజూరు చేసిన దాదాపు 000 రూపాయలను వినియోగించుకోవడంలో వైఫల్యం చెందినందుకు కూడా ఈ పత్రిక అధికారులను విమర్శించింది.

"జాగ్రత్త చర్యలు గైకొనకపోతే ప్రస్తుత అవశేషాలన్నీ 20–30 సంవత్సరాలలో పూర్తిగా నాశనమైపోతాయి" అని యునెస్కో బృందం సూచించింది.

నేత సహకారసంఘాల పునఃప్రారంభానికై టి. అంజయ్య విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 9 (పి టి ఐ)

తెలంగాణా లేబర్‌పార్టీ అధ్యక్షుడు శ్రీ టి అంజయ్య, ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డిని నిన్న కలుసుకొని, ముషీరాబాద్‌లోని నేత సహకార సంఘాలు మిల్లు పునఃప్రారంభం గురించి చర్చించారు.

గతరెండున్నర సంవత్సరాలనుండి ఈ మిల్లును మూసివేయడంవల్ల దాదాపు వేయిమంది ఉపాధి నష్టపోయారు కోల్పోయారని ఆయన ముఖ్యమంత్రికి వివరించారు.

ఈ మిల్లును వెంటనే ప్రారంభించడానికై ప్రభుత్వం తగు చర్యలు గైకొనాలని ఆయన ముఖ్యమంత్రిని అభ్యర్థించారు.

ప్లానింగ్ కమిషన్ కొత్త సభ్యులు

న్యూఢిల్లీ, జూన్ 9 (యు.ఎన్.ఐ)

ఢిల్లీ యూనివర్సిటీకి చెందిన శ్రీ సుకమయ చక్రవర్తిని ప్లానింగ్ కమిషన్ సభ్యులుగా నియమించారు.

ప్రస్తుతం ప్రపంచ బ్యాంకులో పని చేస్తున్న డాక్టర్ బి. యస్. మిన్హాస్‌ను కూడా ప్లానింగ్ కమిషన్ సభ్యులుగా నియమించారు.

ఖుల్నా జిల్లానుండి వచ్చిన శరణార్థులు నున దేశంలోని ఒక శిబిరంలో వంటచేసుకుంటున్నప్పటి దృశ్యం.

హరిజన, గిరిజనులతో సహా క్రైస్తవుల గృహ నిర్మాణానికి రుణాలు

రాష్ట్రప్రభుత్వానికి క్రైస్తవ కాంగ్రెస్ నాయకుని సూచన

హైదరాబాద్, జూన్ 9

సహకార గృహనిర్మాణ పథకంద్వారా ఇళ్ళ నిర్మాణానికి హరిజనులు గిరిజనులకు రెండువేలరూపాయలవంతున రుణాలు ఇవ్వాలంటు రాష్ట్రప్రభుత్వం గైకొన్న నిర్ణయంపట హర్షాన్ని వ్యక్తం చేస్తూ, అలాంటి అవకాశాన్ని భారత క్రైస్తవులకు కూడా కలుగజేయాలని భారత క్రైస్తవ జాతీయ కాంగ్రెస్ రాష్ట్రశాఖ అధ్యక్షుడు శ్రీ సి. వి ఆదం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని అభ్యర్థించారు

కుల, మత, వర్గభేదాలులేకుండా సాంఘికంగా, ఆర్థికంగా వెనుకబడిన అన్ని రకాల ప్రజలకు ఈసదుపాయాన్ని కలుగజేయాలని ఆయన సూచించారు.

బ్రిటన్‌నుండి యుద్ధనౌక కొనుగోలుకు శ్రీలంక చర్చలు

కొలంబో, జూన్ 9 (యు ఎన్.ఐ)

కోస్తా ప్రాంతం రక్షణకై శ్రీలంక ప్రభుత్వం ఒక యుద్ధనౌకను కొనడానికి బ్రిటన్‌తో సంప్రతింపులు జరుపుతున్నది.

శ్రీలంక నౌకాదళానికి ఒక 'ఫ్రిగేట్' నౌక ఉన్నది ఆ నౌకను రక్షణ అవసరాలకై వినియోగిస్తున్నారు

32.6 మీటర్ల గ సీటోట్లను కొనడానికి కూడా శ్రీలంక ప్రభుత్వం జపాన్‌తో సంప్రతింపుతున్నది.

లోక్‌పాల్ ఏర్పాటుకు త్వరలో బిల్లు

న్యూఢిల్లీ, జూన్ 9 (పి టి ఐ)

కేంద్రంలో "లోక్‌పాల్" "లోకాయుక్త" ఏర్పాటుకుగాను పార్లమెంటులో బిల్లును తిరిగి ప్రవేశపెట్టాలని కేంద్రప్రభుత్వం ప్రతిపాదించినది.

దేశీయ వ్యవహారాల సహాయమంత్రి శ్రీ ఆర్. ఎస్. మిర్దా నేడు శ్రీ నవలకిశోర్‌సిన్హా ప్రశ్నకు సమాధానంగా యీ విషయం తెప్పారు.

లోక్‌సభలో ఇంతకుముందు ప్రవేశపెట్టిన బిల్లు, లోక్‌సభ రద్దు కావడంతో కాలదోషం పట్టినది.

పాలనా సంస్కరణల సంఘం సిఫార్సుల ప్రకారం యీ బిల్లు వల్ల ప్రజల ఇబ్బందులను తొలగించడానికి ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తారు.

ఉత్తర బొంబాయిలో ఈతరువెళ్ళి దుర్మరణం

బొంబాయి, జూన్ 9 (యు.ఎన్.ఐ)

ఉత్తరబొంబాయి చందన్ సమీపంలోని ఒకబావిలో ఈత నేర్చుకొనవెళ్లిన జమీల్ (24) గత సోమవారం రాత్రి నీటమునిగి చనిపోయాడు

జమీల్‌కు ఈత నేర్పవెళ్లిన మోహన్ లాల్‌శర్మ జమీల్ నడుముకు త్రాడుకట్టి బావిలో ఈత ప్రయత్నించమన్నాడు. కాని ప్రమాదవశాత్తు తాడు శర్మ చేతి నుండి జారిపోవడంతో జమీల్ దుర్మరణం పాలైనాడు.

గుజరాత్‌లో ప్రతిపక్ష కాంగ్రెస్‌కు పలువురు నాయకులరాజీనామా

అహ్మదాబాద్, జూన్ 9 (పి. టి. ఐ., యు ఎన్ ఐ)

అధికార కాంగ్రెస్‌లో చేరడానికిగాను తొమ్మిదిమంది మాజీ మంత్రులలో నలుగురుమాజీ శాసనసభ్యులు చెందిన పలువురు నాయకులు ప్రతిపక్ష కాంగ్రెస్‌నుండి నిష్క్రమించనున్నట్లు నిన్న ప్రకటించారు

వందమందికిపైగా గ్రామీణ కార్యకర్తలు కూడా పార్టీనుండి నిష్క్రమించారు.

ఉభయ కాంగ్రెస్ పార్టీల విలీనకరణకు కృషిచేస్తూ వచ్చినవారే రాజీనామా చేశారు

జిల్లా స్థాయిలో చర్చలు జరిగిన అనంతరం ఇరవై బాలామంది పార్టీకి రాజీనామా చేస్తారని శ్రీ చోట్లా అనే ఆ వర్గ నాయకుడొకరు చెప్పారు ఈనెల 12వ తేదీన కడకలు కార్యకర్తల సమావేశం జరుగనున్నట్లు మాజీ రెవిన్యూ మంత్రి ప్రేమజీ భాయ్‌పటేల్ తెలిపారు

అధికార కాంగ్రెస్ నాయకులతో ఇదివరకే చర్చలు పొరంభించామనీ, వారు పిల్లనుండి రాగానే తిరిగి చర్చలు ప్రారంభించాగలమని ఖంలోల్ చెప్పారు అవసరమైతే, తమ వర్గనాయకులు కూడా కేంద్ర నాయకులతో చర్చలకు ఢిల్లీ వేళతారని ఆయన చెప్పారు

కాంగ్రెస్ కోశాధికారిగా సేఠ్ అచల్‌సింగ్

న్యూఢిల్లీ, జూన్ 9 (పిటిఐ)

అఖిలభారత కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కోశాధికారిగా శ్రీ అచల్‌సింగ్ నిన్న ఎన్నికైనారు

ఆయనతో శ్రీ ఎస్ ఆర్ దామాని పోటీ చేశారు శ్రీ దామాని ఇదివరకు కోశాధికారిగా ఉన్నారు శ్రీ దామానికి 116 ఓట్లు శ్రీ సింగ్‌కు 156 ఓట్లు వచ్చాయి

కాందిశీకుల కోసం ఫ్రాన్సు నుండి 36 లక్షల ప్రత్యేక విరాళం

పారిస్, జూన్ 9 (రాయిటర్)

భారతదేశానికి వచ్చిన కాందిశీకుల కోసం ఖర్చు చేసే నిమిత్తం ఐక్యరాజ్య సమితి కాందిశీకుల కమిటీ హైకమిషనర్‌కు 36,00,000 రూపాయలు ప్రత్యేక విరాళంగా ఇవ్వాలని ఫ్రాన్స్ నిర్ణయించినట్లు ఇక్కడ అధికార వర్గాలవల్ల తెలిసింది.

కాందిశీకుల కోసం అరబ్ రిపబ్లిక్ నుండి ఔషధాలు

కైరో, జూన్ 9 (పి.టి.ఐ)

భారతదేశంలోని బంగ్లాదేశ్ కాందిశీకుల కోసం అరబ్ రిపబ్లిక్ పది లక్షల యూనిట్ల కలరా నిరోధక టీకాలను, ఐదు లక్షల యూనిట్ల మశూచి నిరోధక టీకాలను ఐదులక్షల యూనిట్ల దనుర్వాత నిరోధక టీకాలను నిన్న విమానంలో పంపించింది.

కాందిశీకులకు అంటువ్యాధులు సోకకుండా చూసే నిమిత్తం సహాయపడ్డానని భారత ప్రభుత్వం [illegible]

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా శాఖ

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, జూన్ 9

ఆర్మూర్‌లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్, నిజామాబాద్ జిల్లాశాఖ సమావేశం గత ఆదివారంనాడు జరిగింది. డాక్టర్ సి. బి. ప్రకాశరావు అధ్యక్షత వహించారు

"కోరికాస్టెరాయిడ్స్"పై డాక్టర్ సి జటపతిరావు విపులంగా ప్రసంగించారు.

తంపై నగి శిగాయాల విషయంపై డాక్టర్ సి. బి ప్రకాశరావు ప్రసంగిస్తూ అటువంటికేసుల పరీక్షా పద్ధతులలో తీసుకోవలసిన జాగ్రతలను వివరించారు.

గౌరవ కార్యదర్శి డాక్టర్ ఆర్. నాగభూషణం వందనసమర్పణ చేసారు

ఆస్ట్రేలియాలో హైకమిషనర్

న్యూఢిల్లీ, జూన్ 9 (యుఎన్ఐ)

విదేశాంగశాఖ సహాయమంత్రి శ్రీ సాంబశివకృష్ణమూర్తిని ఆస్ట్రేలియాలో హైకమిషనర్‌గా నియమించారు.

అకాలీదళ్‌లో సంక్షోభం ప్రస్తుతానికి తప్పిన సూచన

చండీగఢ్, జూన్ 9 (యు ఎన్.ఐ)

పంజాబ్‌లో "అవినీతి చర్యలకు పాల్పడిన మంత్రులపై" చర్య గైకొనకపోతే మంత్రివర్గంనుండి వైదొలగుతాననిఇచ్చిన అల్టిమేటం గడువును పొరసంబంధాలశాఖ మంత్రి శ్రీ త్రిలోచన్‌సింగ్‌రియాస్తి ఈ నెల 12 వరకు పొడిగించారు

పంజాబ్ మంత్రివర్గంలో ఉత్పన్నమైన సంక్షోభం దీనితో ప్రస్తుతానికి తప్పిపోయింది.

అవినీతికర చర్యలకు పాల్పడిన మంత్రులపై ఈ నెల 12 లోగా "సమర్థవంతమైన చర్యలు" గైకొంటారని అకాలీ హైకమాండ్‌లో అందరికంటె సీనియర్ సభ్యుడు హామీ ఇచ్చిన దృష్ట్యా తాను తన నిర్ణయాన్ని వాయిదా వేసుకున్నానని శ్రీ రియాస్తి పత్రికా విలేకరులతో అన్నారు

మంత్రులు అవినీతికర చర్యలకు పాల్పడినట్లు వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు జరుపుతానని తాను శ్రీ రియాస్తికి అకాలీ హైకమాండ్‌ద్వారా హామీఇచ్చినట్లు ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశ్‌సింగ్ బాదల్ ధ్రువపరిచారు. అయితే ఇందుకు గడువు నిర్ణయించడానికి ఆయన నిరాకరించారు.

మంత్రుల రాజీనామాను ఆమోదించే విషయంలోను మంత్రివర్గాన్ని పునర్నిర్మించే విషయంలోను గడువు నిర్ణయించడానికి కూడా ఆయన అంగీకరించలేదు.

"రాజీనామాలను అవసరమైనపుడు ఆమోదిస్తాం" అని ఆయన పత్రికా విలేకరులతో అన్నారు.

మంత్రుల అవినీతి చర్యల సమస్యపై అకాలీపార్టీలో చెలరేగిన సంక్షోభం చల్లారినదని, బాదల్ మంత్రివర్గానికి ముప్పు లేదని శ్రీ రియాస్తి అన్నారు.

అకాలీపార్టీతో తనకేమీ విభేదంలేదని. పార్టీకి చెడ్డపేరు తెచ్చిన "అవినీతి పరులైన" మంత్రులను పార్టీ ఐక్యత దృష్ట్యా తొలగించాలనేదే తన ఉద్దేశ్యమని ఆయన అన్నారు.

అకాలీదళ్ లెజిస్లేచర్ పార్టీనాయకుని మార్చివేసి మాజీముఖ్యమంత్రి శ్రీగుర్నాం సింగ్‌ను నాయకత్వంకోసం ఆహ్వానించాలనే యత్నం సాగుతున్నట్లు అకాలీదళ్ వర్గాలవల్ల తెలిసింది.

అయితే ఈ విషయం తనకేమీ తెలియదని శ్రీ బాదల్ అన్నారు

[illegible] తన కిష్టమైతే మెజారిటీ [illegible] ఉన్నదని ఆయన అన్నారు.

దండకారణ్య ప్రాజెక్టు ఉద్యోగుల రిలే నిరాహార దీక్ష

జగ్‌దల్‌పూర్, జూన్ 9 (పి. టి, ఐ)

దండకారణ్య ప్రాజెక్టు ఉద్యోగులు ఈ నెల 6వ తేదీనుండిఐదు కేంద్రాలలో (జగ్‌దల్‌పూర్ కొండగావ్, ఉమర్‌కోట్, హాలంగోర్, మల్కన్‌గిరి) రిలే నిరాహార దీక్షలు జరుపుతున్నారు

హెచ్చు వేతనాలు, సరైన సర్వీసు పరిస్థితులు కావాలని కోరుతూ ఉద్యోగులు గత ఏప్రిల్ 5న ప్రాజెక్టు అధికారులకు కేంద్ర పునరావాస శాఖామంత్రికి ఒక మెమొరాండం సమర్పించారు.

ఆ కోర్కెల సాధనకే ప్రస్తుతం నిరాహారదీక్ష ప్రారంభించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రయాణ సౌకర్యాల సంఘం

హైదరాబాద్, జూన్ 9

ఆంధ్రప్రదేశ్ ప్రయాణ సౌకర్యాల సంఘ సర్వసభ్య సమావేశంలో ఇటీవల ఈ క్రిందివారిని 1971–72 సంవత్సర కార్యవర్గానికి ఎన్నుకున్నారు

అధ్యక్షుడు: డాక్టర్ ఎ. ఆర్. వీరాస్వామి, ఉపాధ్యక్షులు: శ్రీ బన్వారిలాల్ శర్మ, శ్రీ ఖుద్దు వీరాస్వామి; ప్రధాన కార్యదర్శి: శ్రీ వకీల్ అన్వర్, కార్యదర్శులు; శ్రీయుతులు మహమ్మద్ అబుల్ సత్తార్, సయ్యద్ దిలావర్ హుస్సేన్, సాగప్ప; సంయుక్త కార్యదర్శులు:శ్రీయుతులు ఎచ్. తాజుద్దీన్, సయ్యద్ అబ్బాస్ అబూద్, ఎమ్ ఎ వహాబ్, అర్వైజింగ్ కార్యదర్శులు: శ్రీ సయ్యద్ అమీనుద్దీన్ శ్రీ మహమూద్ మహనవాజ్ శ్రీ తాండూరు సింగ్; కోశాధికారి: శ్రీ ఖుద్దూస్ [illegible] మరి 7 మంది సభ్యులు.

తూర్పు బెంగాల్ పరిస్థితి పరిశీలనకై భద్రతా మండలి సమావేశం

బ్రిటిష్ పార్లమెంట్ సభ్యుని విజ్ఞప్తి

లండన్, జూన్ 9 (పి.టి.ఐ)

తూర్పు బెంగాల్ పరిస్థితిని పరిశీలించి, పశ్చిమ పాకిస్తాన్ అనుసరిస్తున్న యుద్ధోన్మాదదమన విధానాలను అరికట్టించడానికిగాను చర్యలు గైకొనడానికై భద్రతా మండలి సమావేశాన్ని ఏర్పాటుచేయాలని బ్రిటిష్ పార్లమెంట్‌లో లేబర్‌పార్టీ సభ్యులు జాన్‌స్టోన్‌హౌస్ విజ్ఞప్తి చేసారు.

గత నెలలో కాందిశీకుల శిబిరాలను సందర్శించి, వారి ఇబ్బందులను గూర్చి స్వయంగా తెలుసుకున్న లేబర్ సభ్యుడు స్టోన్‌హౌస్, ప్రెస్సు పత్రికకు సంపాదకీయం వ్రాస్తూ తూర్పు బెంగాల్‌ను పాలించే అధికారాన్ని పాకిస్తాన్ కోల్పోయినదని అన్నారు. ప్రపంచ దేశాలన్నీ బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని గుర్తించాలని, తూర్పు బెంగాల్ ప్రజలకు ప్రాతినిధ్యం వహించే అధికారం దానికి మాత్రమే ఉన్నదని, ప్రపంచదేశాలుదానిని జాగ్రతగా పరిశీలించాలని ఆయన విజ్ఞప్తి చేసారు.

పశ్చిమపాకిస్తాన్ సైనిక పాలకులు, రాజకీయ, నాయకులు తలసీకుట్రపన్ని, తూర్పుబెంగాల్ ప్రజలను ఒక వర్గప్రకారం హతమార్చుతున్నారని, సమితి నియమావళిలో పొందుపరచిన మానవ హక్కులు యుద్ధనేర సూత్రాలక్రింద దీనిని కూడా ప్రపంచదేశాలు పరిశీలించాలని స్టోన్‌హౌస్ కోరారు.

దురాక్రమణ

లండన్‌లోని భారత జర్నలిస్టు డి వి. తమంకర్ గాంధియన్ పత్రికలో ఒకలేఖ వ్రాస్తూ లక్షలమందిని వలసపంపడం, భారతదేశంపై దురాక్రమణ చేయడంతో సమానంకాదా అని ప్రశ్నించారు. భారత దేశంపై పాకిస్తాన్ సైనిక దురాక్రమణ ప్రారంభిస్తే ఆగ్ర రాజ్యాలు ఇలాగే మౌనం పాటించేవా విదేశీ దురాక్రమణవల్ల ఆ దేశపు ఆర్థిక సాంఘిక భద్రత దెబ్బతింటుంది. ఇపుడుకూడా అదే జరుగుతున్నది. అందువల్లనే ఇది దురాక్రమణతో సమానం అని ఆయన వ్రాసారు.

పంజాబ్‌లో పదవీ విరమణ వయస్సు తగ్గింపు

చండీగఢ్, జూన్ 9 (యు ఎన్.ఐ.)

ప్రభుత్వోద్యోగుల పదవీ విరమణ వయస్సు 55సంవత్సరాల నుండి 55సంవత్సరాలకు తగ్గించాలని పంజాబ్ మంత్రివర్గం నిర్ణయించినది.

అజయ్‌ముఖర్జీ ప్రభుత్వం రాజీనామా చేయాలని సుధీన్‌కుమార్ సూచన

మద్రాసు, జూన్ 9 (యు.ఎన్.ఐ)

పశ్చిమ బెంగాల్ విధానసభకు జరిగిన మూడు ఉపఎన్నికలలో రెండిటిని మార్క్సిస్టుపార్టీ అభ్యర్థులు గెల్చుకున్న దృష్ట్యా అజయ్ ముఖర్జీ మంత్రివర్గం రాజీనామా చేయాలని వామపక్ష ఐక్య సంఘటన కన్వీనర్ శ్రీసుదీన్‌కుమార్ కోరారు.

మార్క్సిస్టుపార్టీ వామపక్ష ఐక్యసంఘటనలో భాగస్వామి.మార్క్సిస్టుపార్టీ మరి రెండు సీట్లలో గెలుపొందడంతో విధాన సభలో అజయ్‌ముఖర్జీ మంత్రివర్గానికి మెజారిటీ ఇంకా తగ్గిపోయినదని ఆయన అన్నారు.

ప్రజల విశ్వాసానికి ఈ ఎన్నికలు నిదర్శనం కాగలవని వామపక్ష ఐక్యసంఘటనతోపాటు అధికార కాంగ్రెస్ నాయకుడు శ్రీ జగ్‌జీవన్‌రామ్ కూడా పేర్కొన్నారని శ్రీ సుధీన్‌కుమార్ వివరించారు.

బంగ్లా కాంగ్రెస్‌లో చీలిక దృష్ట్యా అజయ్‌ముఖర్జీ ప్రభుత్వానికి స్వల్ప మెజారిటీ ఉండడం కూడా అసుమానాస్పదమేనని ఆయన అన్నారు

ప్రభుత్వ రంగానికి అధిక ప్రాధాన్యమిచ్చేట్లు ప్రణాళికలో మార్పులు

కేంద్రానికి మిత్రవాద కమ్యూనిస్టుపార్టీ సూచన

న్యూఢిల్లీ, జూన్ 9 (యు.ఎన్.ఐ.)

దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వరంగానికి నిశ్చయాత్మకమైన పాత్ర ఉండేలా రీతిలో నాలుగవ ప్రణాళికను అమూలాగ్రం సరిదిద్దాలని మితవాద కమ్యూనిస్టుపార్టీ సూచించినది.

ప్రణాళికా కార్యక్రమాలు ఏ రీతిలో ఉండేట్టు చూడాలనే వినయంపై కేంద్ర మంత్రిని బహుజ్ఞాంతో చర్చలు జరిపిన సందర్భంలో మితవాద కమ్యూనిస్టుపార్టీ పైవిధంగా సూచించినది.

ముఖ్యమైన పార్టీలతో చర్చలు జరిపే కార్యక్రమంలో భాగంగా ఆ పార్టీ నాయకులతో ఆయన సంప్రదింపులు జరిపారు

పార్లమెంటులోని జనసంఘ్ సభ్యులతో ఆయన రేపు చర్చలు జరుపుతారు.

భూ సంస్కరణలు అమలు జరపాలనీ; విదేశీ చమురు కంపెనీలు, బ్యాంకులు, తోటలు, కార్పొరేషనులు, చక్కెర ఫాక్టరీలు విదేశీ వాణిజ్యం జాతీయకరణ మొదలైనవి మితవాద కమ్యూనిస్టుపార్టీ చేసిన సూచనలలో ప్రధానమైనవి.

తమిళనాడు ఆర్థిక వ్యవహారాల సహాయమంత్రి

న్యూఢిల్లీ, జూన్ 9 (యు.ఎన్.ఐ.)

తమిళనాడు ఆర్థిక వ్యవహారాల సహాయమంత్రి శ్రీ ఆర్. ఎస్. మిర్దా నేడు శ్రీ నవలకిశోర్‌సిన్హా ప్రశ్నకు సమాధానంగా యీ విషయం తెప్పారు.

లోక్‌సభలో ఇంతకుముందు ప్రవేశపెట్టిన బిల్లు, లోక్‌సభ రద్దు కావడంతో కాలదోషం పట్టినది.

పాలనా సంస్కరణల సంఘం సిఫార్సుల ప్రకారం యీ బిల్లు వల్ల ప్రజల ఇబ్బందులను తొలగించడానికి ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తారు.

PEOPLE'S HIGH SCHOOL

Himayatnagar — Ashoknagar
Hyderabad

The school will re-open on 10-6-71. A separate unit of this school is being opened at Ashoknagar for girls. Admissions from VI to X classes both in English and Telugu media are available. Only few seats are available.

Sd/-
(V. RAJAMAND),
Principal.

పెండ్లి చీరెలు
కొత్త సమూనాలు, కొత్త డిజైనులు
బనారస్
ధర్మవరం * బెంగుళూరు * కంచి * గద్వాల్ * జార్జెట్
బ్రాసో * చేనేత * ఖటాప్ వాయిల్స్ * డ్రెస్ మెటీరియల్స్
మరియు
సూటింగులు షర్టింగులు
నీలకంఠం బనారస్ హౌస్
కోఠి టెలిగ్రాఫ్ ఆఫీసు ఎదుట – హైదరాబాదు.
ఫోన్: 42087
A.A.

మీ సెక్స్ సమస్యలన్నిటికి
పెండ్లి తరువాతనైనా మీ కెట్టి కారణము వల్ల నైనా శ్రీ పురుష సంబంధములైన గుప్త రోగములు వచ్చినయెడల 48 సంవత్సరముల అనుభవమును పరిశోధనమును పొందిన డా॥ టౌహన్ (GOVT REGD.) గారిని సంప్రదించిన కొత్తయౌవనమును పుష్టిని పొందగలరు మీ కెట్టి సంకోచము అవసరములేదు. కొవరములతోపాటు విద్యుత్ యంత్రములతో గూడా చికిత్స జరుపబడును చికిత్స విషయములు రహస్యముగా నుంచబడును సంప్రదించు వేళలు ఉదయం 9 గం నుండి రాత్రి 8.

కులీప్ మెడికల్ హాల్ Estd. 1947
మోజంజాహీ మార్కెట్ [illegible] కంపెనీ ఎదుట
సికింద్రాబాద్ హైదరాబాద్ ఫోన్ 52287
(Khan & Sons)

జౌళిమిల్లుల ఆధునీకీకరణకు పథకం ఆమోదం

న్యూఢిల్లీ, జూన్ 9 (యు.ఎన్.ఐ)

జౌళి మిల్లుల ఆధునీకీకరణకు అవసరమైన సున్నితమైన యంత్ర సామగ్రిని సేకరించేందుకు భారత ప్రభుత్వం ఒక పథకాన్ని ఆమోదించినదని రాజ్యసభలో వాణిజ్య మంత్రి ఎల్. ఎన్. మిశ్రా తెలిపారు

జౌళి మిల్లుల ఆధునీకీకరణకు అవసరమైన యంత్ర సామగ్రిని తయారుచేసే వారికి ప్రభుత్వం రుణాలను కూడా ఏర్పాటుచేస్తుంది.

ఆంధ్రప్రదేశ్ మరికొన్ని కాష్ట్రాలలో జనపనార మిల్లులస్థాపనకు కృషి

లోక్‌సభలో విదేశవాణిజ్యమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 9 (పి.టి.ఐ)

జనపనార విషయంలో తిరిగి పదంచ మార్కెట్‌ను సంపాదించడానికి భారత దేశం ప్రయత్నిస్తున్నదని విదేశ వాణిజ్య మంత్రి ఎన్. ఎస్. మిశ్రా నేడు లోక్‌సభలో తెలిపారు.

ఎస్ కె. సింహ, శతరులు వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ భారత దేశం ప్రధానంగా అమెరికా మార్కెట్‌ను సంపాదించడానికి ప్రయత్నిస్తున్నదని, ఆయన తెలిపారు. పాకిస్తాన్, దాని ఆధునిక జనపనార మిల్లులు నాణ్యమైన జనపనారను అమెరికాకు సరఫరా చేసేవని ఆ కారణంగా ఇంతకు క్రితం మనం అమెరికా మార్కెట్‌ను కోల్పోయామని మిశ్రా వివరించారు.

భారతీయ జనపనార ఎగుమతులకు వచ్చే సంవత్సరం లాభసాటిగా ఉండగలదని మిశ్రా ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. ప్రపంచ మార్కెట్లలో అభివృద్ధి చెందిన పరిస్థితిని బట్టి భారతదేశం లాభపడదగిన సమయం ఆసన్నమైనదని భారత ప్రభుత్వం తగినంతగా కృషి చేస్తున్నా జనపనార మిల్లులను ఆధునికం చేయడానికి మాని యూజమాన్యం తగిన విధంగా సహకరించడంలేదని విదేశ వాణిజ్య మంత్రి అన్నారు. కలకత్తాలో మూతపడిన కొన్ని జనపనార మిల్లులను తెరిచే విషయమై సభలో ప్రస్తావనకురాగా ఆమిల్లులు పనిచెయ్ ప్రారంభించడం ప్రభుత్వానికి నంతోషకరం కాగలదని ఎల్. ఎన్. మిశ్రా అన్నారు. పారిశ్రామిక ఆర్థిక సహాయ సంస్థ ఆ మిల్లులకు సహాయ పడటానికి తాము తోడ్పడగలమని కానిచాలా వరకు జనపనార మిల్లులలో పాత యంత్రాలు ఉన్నాయని వానిసిగడపడం అంత లాభకరమైన వ్యాపారం కాలేదని మిశ్రా అభిప్రాయపడినారు ఆంధ్ర ప్రదేశ్, ఒరిస్సా, బీహార్‌లలో కొత్త జనపనార మిల్లుల ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు.

కాయిలాండ్ సుంచి ముడి జనపనారను కొనడానికి ప్రభుత్వం ఏమైనా ప్రయత్నిస్తున్నదా? అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ ఆ దేశం నుంచి జనపనార కొనడానికి మనం ప్రయత్నించిన మాట నిజమేనని కాని ఎక్కువ రేటుకు థాయిలాండ్ జనపనారను విక్రయించరలున్నందున దేశం కుదరలేదని మిశ్రా వివరించారు.

ప్రభుత్వ జనపనార ఉత్పత్తిని ఇరవై శాతం పెంచమని కోరినదా? ఒకవేళ ఉత్పత్తి పెరిగి నిలువలు పేరుకొనిపోయినట్లయితే ప్రభుత్వ ఎగుమతి పర్యవసానం ఏమవుతుందని ఇంద్రజిత్‌గుప్త ప్రశ్నించగా తమకు ప్రభుత్వం ఏర్పరచిన జనపనార కార్పొరేషన్ జనపనారనిల్వలను కొనగలదని మిశ్రా తెలియజేశారు.

రెడీమేడ్ దుస్తుల పరిశ్రమలో 10 వేల కార్మికుల తొలగింపు

బడ్జెట్‌లో 10 శాతం ఎక్సైజు సుంకం విధింపు ప్రభావం

బొంబాయి, జూన్ 9 (యు. ఎస్. ఐ)

రెడీమేడ్ దుస్తులపై బడ్జెట్‌లో 10 శాతం ఎక్సైజు సుంకం విధించిన ఫలితంగా ఎకైంట్లు తమ ఆర్డర్లను పెద్ద ఎత్తున రద్దు చేసుకున్నారని రెడీమేడ్ దుస్తుల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. ఎన్. అమర్నే పత్రికా విలేకరులతో అన్నారు

ఇందువల్ల రెడీమేడ్ దుస్తులలో పని చేస్తున్న సుమారు 10 వేల మంది కార్మికులను ఇప్పటికే ఉద్యోగాలనుంచి తొలగించినట్లు ఆయన తెలియ జేసారు

రెడీమేడ్ దుస్తులపై 10 శాతం సుంకం విధింపు వాటి ఉత్పత్తిదారులలో ఎంతో ఆందోళన రగిల్చినదని, దీని వల్ల ఈ పరిశ్రమ మూలబడే ప్రమాదం ఉన్నదని ఆయన తెలిపారు.

స్కూటర్‌తో లారీఢీకొని ఒకనికి గాయాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 9

నగరంలోని ఎంబెసీ టాకీసువద్ద లారీ, స్కూటర్‌ను ఢీ కొన్న ప్రమాదంలో స్కూటర్ నడుపుతున్న వ్యక్తికి తీవ్రంగా గాయాలు తగిలాయి.

లారీ ఎదురునుండి వచ్చి స్కూటర్‌ను ఢీ కొన్నది. స్కూటర్ ఆ దెబ్బకు వెనుకనే వస్తున్న ఒక మోటార్ సైకిల్‌ను, కారును గుద్దుకున్నది

స్కూటర్ నడుపుతున్న వ్యక్తిని అపస్మారక స్థితిలో ఆస్పత్రిలో చేర్చారు.

పోలీసులు లారీ డ్రైవరును కస్టడీలోకి తీసుకున్నారు.

కొత్తగూడెం తాలూకాలో మూడు గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా

(ఆంధ్రభూమి విలేకరి)

మహబూబ్‌నగర్, జూన్ 9

పెద్దనందిగామ గ్రామంలో విద్యుద్దీకరణను గత శుక్రవారం నాడు జిల్లా కలెక్టర్ శ్రీ ఎమ్ అనదుల్లా నయ్యీద్ ప్రారంభోత్సవం చేసారు

ఈ ఉత్సవ కార్యక్రమంలో విద్యుచ్ఛక్తి విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ ఎ. ఎ రహీమ్, కొడంగల్ తహసీల్దార్ శ్రీ నారాయణరెడ్డి, జిల్లా జనసంబంధాధికారి శ్రీ టి కె. నారాయణ, కొడంగల్ బ్లాక్ అభివృద్ధి అధికారి శ్రీ నాగేశ్వరరావు, జిల్లా పరిషత్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీ బాలిరెడ్డి మదూరు పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ డి. ముకుందరెడ్డి ఇతర అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సమావేశంలోపల్లెపద్దకు జిల్లాకలెక్టర్ శ్రీ ఎమ్ అనదుల్లా నయీద్, జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ కె కె రెడ్డి ప్రభృతులను ఊరేగింపుతో తీసుకువెళ్లి వారికి పూలమాలలు వేసారు

మద్దూర్ పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ డి. ముకుందరెడ్డి బహిరంగ సమావేశానికి అధ్యక్షత వహించారు.

కొడంగల్ తాలూకా చాలా వెనుకబడిన ప్రాంతమనీ, పెద్దనందిగామ దెరువులో పూడికతీయించి చెరువును అభివృద్ధి పరచాలనీ, అంతకుముందు అతిథులకు స్వాగతం చెప్పే సందర్భంగా శ్రీ వెంకటయ్య ప్రసంగించారు.

వ్యవసాయానికై రైతులు విద్యుచ్ఛక్తిని వినియోగించుకుని ఫలసాయాన్ని అభివృద్ధి చేయాలని జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ కె కె రెడ్డి తమ ప్రసంగంలో కోరారు

విద్యార్థులు హైస్కూల్ ఎస్.సి లో ఉత్తీర్ణులు కాగానే ఉద్యోగాన్వేషణకై పాకులాడకుండా వ్యవసాయ రంగంలో ప్రవేశించి గ్రామాభివృద్ధికై కృషిచేయాలని ఆయన సలహా చెప్పారు.

తాలూకాలోని హరిజనుల పులోభివృద్ధికై హాస్టళ్లు, ఇళ్ళస్థలాల పంపిణీ, విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, స్కూలర్ షిప్పులు, మొదలైన వసతులు ప్రభుత్వం ఏర్పాటుచేసిందనీ, హరిజనులు ఈ వసతులను సద్వినియోగపర్చుకుని అభివృద్ధి కిందాలనీ, శ్రీ కె. కె. రెడ్డి కోరారు.

మద్దూర్‌సమితి అధ్యక్షుడు శ్రీ డి. ముకుందరెడ్డి మాట్లాడుతూ 132 యకరాల నైశాల్యంగల పెద్ద నందిగామలోని చెరువును అభివృద్ధిపరచాలనీ ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసారు. విద్యుత్ హెచ్చార్లుకాని గోలుచేసి వ్యవసాయపనుంకై వినియోగించాలని ఆయన రైతులకు సలహాచెప్పారు.

కౌడిడ్ గ్రామానికి విద్యుద్దీకరణ

ఆ తరాత కౌడిడ్ గ్రామంలోవిద్యుద్దీకరణకు జిల్లా కలెక్టర్ శ్రీ అనదుల్లా నయీద్ ప్రారంభోత్సవంచేసారు.

శ్రీ వెంకటయ్య అతిథులకు స్వాగతం చెప్పారు.

ఆర్.టి.సి. బస్సులు ప్రయాణం చేయడానికి వీలుకలిగించేందుకుగాను కొడంగల్ రోడ్డువని త్వరలో పూరి చేయడం జరుగుతుందని సమితి అధ్యక్షుడు శ్రీ డి. ముకుందరెడ్డి తెలియజేసారు

ఈ కార్యక్రమంలో కలెక్టర్, జిల్లా పరిషత్ చైర్మన్, ఇతర అధికారు, అనధికారులు పాల్గొన్నారు.

నర్సాపూర్ గ్రామానికి విద్యుదీకరణ

పిమ్మట నర్సాపూర్ గ్రామంలో విద్యుదీకరణకు జిల్లాకలెక్టర్ చైర్మన్ శ్రీ కె. కె రెడ్డి ప్రారంభోత్సవం చేసారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి మదూర్ సంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ డి ముకుందరెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీ శ్రీనివాస్ ప్రభృతులు అతిథులకు స్వాగతం చెప్పారు.

పెద్దలు గ్రామంలో జరుగుతున్న విద్యుద్దీకరణ వినియోగించుకుంటూ కూరగాయలను అధికంగా పండించి మార్కెట్టుకు అమ్మడానికై పంపవలసిందిగా శ్రీ కె. కె రెడ్డి రైతులకు సలహాచెప్పారు.

గ్రామాలలోని నర్సరీలు ఆయా గ్రామాలలో కొద్దిపాటి పథకాలను చేపట్టాలనీ, వీటికి ప్రభుత్వంలవసరమైన సహాయం అందచేస్తుందనీ శ్రీ రెడ్డి తెలియజేసారు.

కుటుంబ నియంత్రణ ప్రాముఖ్యాన్ని వివరిస్తూ ఆ కార్యక్రమవిజయానికై కృషి చేయాలని గ్రామప్రజలకు ఆయన విజ్ఞప్తి చేసారు.

శ్రీ ముకుందరెడ్డి, శ్రీ బసవారెడ్డి ప్రసంగించారు.

[illegible]

సోవియట్ నాయకులతో చర్చలపట్ల మంత్రి స్వరణ్‌సింగ్ సంతృప్తి

మాస్కో, జూన్ 9 (పి టి ఐ)

తూర్పు బెంగాల్‌నుండి శాంతిశరణార్థులు రాకను అరికట్టడానికి తక్షణం చర్యలు గైకొనాలని పొరుగు దేశాలలో తల దాచుకుంటున్న తూర్పు బెంగాల్ శరణార్థులందరూ స్వగృహాలకు తిరిగి వెళ్ళడానికి వీలైన పరిస్థితులను కల్పించాలని భారత సోవియట్ దేశాలు నేడు విజ్ఞప్తి చేసాయి.

విదేశ వ్యవహారాలమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ సోవియట్ నాయకులతో జరిపిన చర్చలనుగూర్చి విడుదలచేసిన సంయుక్త ప్రకటనలో ఇలా విజ్ఞప్తి చేసారు.

పరిస్థితి తీవ్రత దృష్ట్యా, దీనిని గూర్చి పరస్పరం ఎప్పటికప్పుడు చర్చలు జరుపుకుంటూ ఉండాలని అంగీకరించినట్టు కూడా ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

తూర్పు బెంగాల్ పరిస్థితికి రాజకీయ పరిష్కారం కుదుర్చుకోవడానికి ప్రయత్నించాలని గత ఏప్రిల్ నెలలో ప్రెసిడెంట్ పొడ్గోర్నీ చేసిన విజ్ఞప్తిని పున రుద్ఘాటించారు.

తూర్పు బెంగాల్ పరిణామాల విషయంలో ఇండియా విధానాన్నే సోవియట్ యూనియన్ బలపరుస్తున్నదని దౌత్య వర్గాలవారు యీ ప్రకటనపై వ్యాఖ్యానించారు

పారిస్ పయనం

సోవియట్ నాయకులతో జరిపినచర్చల పట్ల పూర్తి సంతృప్తి ప్రకటిస్తూ విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ గతరాత్రి పారిస్‌కు బయలుదేరి వెళ్లారు. సోవియట్ విదేశాంగమంత్రి గ్రోమికో శ్రీ స్వరణ్‌సింగ్‌కు వీడ్కోలు చెప్పారు

సంయుక్త ప్రకటన

భారత విదేశాంగ మంత్రి స్వర్ణసింగ్ సోవియట్ ప్రభాస కోసిగిన ఇతర సోవియట్ నాయకులతో సంప్రతింపులు పూర్తి చేసిన అనంతరం మాస్కోలో విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో తూర్పు బెంగాల్‌నుండి భారతదేశానికి శాంతిశరణార్థులు రాకుండా తక్షణ చర్యలను తీసుకోవాలనే భారత ప్రభుత్వ అభిప్రాయంతో సోవియట్ యూనియన్ అంగీకరించినట్టు పేర్కొన్నారు

తూర్పుబెంగాల్‌లో శాంతిని నెలకొల్పి బంగ్లాదేశ్ శాంతిశరణార్థులు స్వస్థలాలకువెళ్లేలా చేయాలని ఈ సందర్భంగా తగు చర్యలు తీసుకోవాలని రెండు దేశాలు భావిస్తున్నట్టు ఈ సంయుక్త ప్రకటనలో సూచించారు.

'ముఖ్యమంత్రిపదవి నుండి బాదల్‌ను మార్చేప్రసక్తిలేదు'

సంత్‌ఫతేసింగ్ ప్రకటన

చండీగఢ్, జూన్ 9 (యు.ఎన్.ఐ)

అకాలీ లజిస్లేచర్‌పార్టీ ప్రస్తుత నాయకత్వాన్నిమార్చే ఉద్దేశంలేదని అపార్టీఅధ్యక్షుడు సంత్‌ఫతేసింగ్ అన్నారు.

పార్టీనాయకత్వంలో మార్పురావాలని శాసనసభ్యులు తనను కోరలేదని ఆయన అన్నారు.

అయితే తగినసమయం వచ్చినపుడు ఈ సమస్యను పరిశీలించవచ్చునని ఆయన అన్నారు.

శ్రీ ప్రకాశ్‌సింగ్ బాదల్‌ను ముఖ్యమంత్రిగా తానే ఎన్నుకున్నానని. ఇప్పటికీ తాను అకాలీదళ్ శాసన సభ్యులు కూడా బాదల్‌పట్ల విశ్వాసం కలిగిఉన్నారనీ ఆయన అన్నారు

"బాదల్ నాయకత్వం ఎప్పటిలానే ఆయనంటే నాకు ఇప్పటికీ విశ్వాసం ఉంది. గతవారమే అకాలీలజిస్లేచర్‌పార్టీ ఏకగ్రీవ తీర్మానంద్వారా ఆయనపట్ల పూర్తి విశ్వాసం ప్రకటించింది" అని ఫతేసింగ్ అన్నారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ గుర్నాం సింగ్‌ను నాయకుడిగా ఎన్నుకోవాలని ప్రతిపాదనఉన్నట్టు వచ్చిన వార్తలను ఆయన ఖండించారు.

అవినీతి ఆరోపణలు నిజంకాదని ఢిల్లీ పోలీసుశాఖ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 9 (యు.ఎన్.ఐ)

ఢిల్లీ పోలీసు శాఖలో అవినీతి, అక్రమ ప్రవర్తన వేళ్లూనుకున్నట్టు వచ్చిన వార్తలను ఆ శాఖ ఉన్నతాధికారులు ఖండించారు. "పోలీసులైనా, ఏ సంస్థ ద్వారానైనా దర్యాప్తునకు తాము సిద్ధమేనని" ఈ శాఖ పౌరసంబంధాల అధికారి విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

"క్రింది నుండి పైదాకా అందరూ అవినీతి పరులేనన్న వాదన వాస్తవ విరుద్ధమైనది ఢిల్లీ పోలీసుశాఖ వారు అవినీతి, అక్రమ ప్రవర్తనలకు పాల్పడిన నిర్దుష్టమైన సంఘటనలను మా దృష్టికి తేవలసిందిగా మేం ప్రజలను, పత్రికల వారిని కోరుతున్నాం. ఏటిపై సమగ్రంగాదర్యాప్తు జరుపుతామని హామీ ఇస్తున్నాం" అని ఆయన ఈ ప్రకటనలో వివరించారు.

ఢిల్లీలోని కొన్ని పోలీసు స్టేషన్లలో ఉద్యోగాలు సంపాదించేందుకు పోలీసు అధికారులు విపరీతంగా లంచాలు ఇచ్చినట్లు ఒక స్థానిక పత్రిక ప్రకటించింది. ఈ వార్త వచ్చిన దరిమిలా అనేక మందిని బదిలీచేస్తూ ఉత్తర్వులు జారీ అయినట్టు తెలిసింది.

తిరుమల దేవస్థానం గర్భగుడిలో కొత్త ద్వారం ఏర్పాటు

జూన్ 20న తిరుపతిలో పండిత్‌సభ

హైదరాబాద్, జూన్ 9 (ఎ ఎస్.ఎస్)

దైవదర్శనానికి వచ్చిన యాత్రికులు పట్టిని తగినంతమందికి తిరుమలలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం గర్భగుడిలో ఒక కొత్త ద్వారాన్ని పెటాలని యోచిస్తున్నట్టు దేవాదాయశాఖ కమిషనర్ శ్రీ వానుదేవరావు వెల్లడించారు.

బంగారు వాకిలినుండి గర్భగుడి వరకు 65 అడుగులదూరం ఉన్నదని. భక్తులు అక్కడివరకు వెళ్లి తిరిగి రావడం మూలాన రద్దీ ఎక్కువవుతున్నదని, ప్రత్యేకించి పండుగ రోజులలో ఇబ్బందిగా ఉంటున్నదని అన్నారు.

ఈ విషయాన్ని గురించి జూన్ 20 నాడు తిరుపతిలో జరిగే పండిత సభలో పరిశీలన జరిపి ప్రతిపాదనకూడాపొందించి, దానిని స్థిరపరచాక్రమం ఆమోదానికి పంపబోతున్నట్టు ఆయన వెల్లడించారు.

పెట్రోల్ పంపులవద్ద స్కూటర్ డ్రైవర్ల ఘెరావ్

న్యూఢిల్లీ, జూన్ 9 (యు ఎన్.ఐ)

పెట్రోల్ నిర్ణీత ధరకు మించి అదనంగా లీటర్‌కు మూడు పైసలు వంతున వసూలు చేయడంపట్ల నిరసనగా ఢిల్లీ స్కూటర్ డ్రైవర్ల సంఘంవారు కొన్ని పెట్రోల్ పంపులను ఘెరావ్ చేసారు.

పెట్రోల్ పర్మిటులు వసూలు చేస్తున్న ఈ ధర అక్రమమనీ, ప్రభుత్వామోదం, పెట్రోల్ ఉత్పత్తి సంస్థల ఆమోదంలేదని వారు పేర్కొన్నారు. ఘెరావ్ కొనసాగుతుందని స్కూటర్ డ్రైవర్ల సంఘ అధ్యక్షుడు శ్రీ గరీబదాస్‌సింగ్ అన్నారు.

వేతనాలలో పదిశాతం కోతకు సూచన

న్యూఢిల్లీ, జూన్ 9 (పి టి ఐ)

రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, గవర్నర్లు, మంత్రులు, పార్లమెంటు సభ్యుల వేతనాలను పదిశాతం తగ్గించాలని అధికార కాంగ్రెస్ సభ్యుడు శ్రీ అక్బర్ అలీఖాన్ నేడు రాజ్యసభలో సూచించారు.

బడ్జెట్ పై సాధారణచర్చ సమయంలో సభ్యుడు ఈ సూచన చేశారు దేశంలో 2 వేలు ఎక్కువ వేతనంపొందే ప్రభుత్వోద్యోగుల వేతనంలో కూడా పది శాతం కోత ఈ రొమ్ము నింతాబంగ్లాదేశ్ శరణార్థుల సహాయానికి వినియోగించాలని సూచించారు

కుటుంబ పెన్షన్ స్కీములో చేరడానికి వ్యవ పొడిగింపు

హైదరాబాద్, జూన్ 9 (పి. టి ఐ)

1971 మార్చి మొదటి తేదీకి పూర్వం నుండి ప్రావిడెంట్ ఫండ్ సభ్యులుగాఉన్న ఉద్యోగులు కుటుంబ పెన్షన్ పథకంలో కాని లోగ్గనుల కుటుంబ పెన్షన్ పథకంలోకాని చేరడానికి ఇచ్చిన గడువును ఆగస్టు 31వ తేదీ వరకు పొడిగించినట్టు ఆంధ్రప్రదేశ్ ప్రాంత ప్రావిడెంట్‌ఫండ్ కమిషనర్ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

షిల్లాంగ్‌లో సంపూర్ణ హర్తాళ్

ప్రజా జీవనం స్తంభన

షిల్లాంగ్, జూన్ 9 (పి టి ఐ)

అస్సామ్ పీఠభూమి రాజధాని షిల్లాంగ్‌లో నేటి ఉదయం నుండి సాయంత్రం వరకు సంపూర్ణ హర్తాళ్ జరిగినది

తూర్పు బెంగాల్ శరణార్థులు అధిక సంఖ్యలో పీఠభూమిలోకి, ముఖ్యంగా షిల్లాంగ్‌కు రావడంపట్ల నిరసనగా హర్తాళ్ ప్రయోగించి గిరిజన యువక సంస్థల మండలి పిలుపు ఇచ్చినది. మండలి కార్యకర్తలు పట్టణంలోని ప్రధాన మార్గాలలోను శివారు గ్రామాలకు వెళ్ళే మార్గాలలో గస్తీ తిరుగుతున్నారు.

ప్రభుత్వం హామీ

బంగ్లాదేశ్ శరణార్థుల రాకవల్ల మేఘాలయ ప్రజలకు ఎదురవుతున్న జరుగుతున్నదా చూడటానికి ప్రభుత్వం తగు చర్యలు గైకొనగలదని, మేఘాలయ ప్రభుత్వం గత రాత్రి జారీచేసిన అధికార ప్రకటనలో హామీ ఇచ్చినది.

ప్రజాశికా సంఘంలో పెద్ద మార్పులుండవని లోక్‌సభలో స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జూన్ 9 (యు.ఎన్.ఐ)

ప్రజాశికా సంఘంలో పెద్ద మార్పులను వేటిని తలపెట్టలేదని ప్రజాశిక శాఖ సహాయ మంత్రి మొహమ్మదాలీయా కె లక్కప్ప శ్రీమతి భారతి తంగప్పన్ వేసిన ప్రశ్నకు నేడు లోక్‌సభలో వ్రాత మూలకంగా సమాధానమిచ్చారు. ప్రజాశికా సంఘం సభ్యులలో మార్పులు జరుగుతాయని ఆయన అన్నారు

వియత్నామ్ సమస్యపై సేనల ఉపసంహరణకు నిక్సన్ ఉముఖంగా ఉన్న సూచన

వాషింగ్టన్, జూన్ 9 (పి.టి.ఐ)

అమెరికన్ యువ ఖైదీలను విడుదల చేయగలమని ఉత్తర వియత్నామ్ వాగ్దానం చేస్తే దక్షిణ వియత్నామ్‌నుండి సేనల ఉపసంహరణ తేదీ నిర్ణయించడానికి అమెరికా అంగీకరించవచ్చని వైట్‌హౌస్ ప్రతినిధి నిన్న సూచన ప్రాయంగా చెప్పారు.

వచ్చే డిసెంబర్ 31వ తేదీలోగా సేనలను ఉపసంహరించుకొంటామని వాగ్దానం చేస్తే ఖైదీలను హనోయ్ విడుదల చయగలదని విశ్వసిస్తున్నట్టు వైస్ అధ్యక్షుడు స్పిరో టి అగ్నూ ప్రకటించిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

అయితే క్రిసమస్‌కల్లా సేనల ఉపసంహరణ జరిగే అవకాశం లేదని ఆయన చెప్పారు ఈ కొద్ది వ్యవధిలో దక్షిణ వియత్నామ్ తనను తాను రక్షించుకోగలిగే శక్తి సంపాదించలేదనీ కాబట్టి డిసెంబరు 31వ తేదీలోగా సేనల ఉపసంహరణ అసాధ్యమనీ ఆయన స్పష్టం చేసారు

దీనిసిబట్టి అమెరికా ప్రజలలో మార్పు వచ్చినట్టు కాదని చెబుతూ ఆయన మళ్ళీ తమ వాదనను సమర్థించుకోవడానికి యత్నించారు. సేనల ఉపసంహరణతేదీని అమెరికా నిర్ణయిస్తే యుద్ధ ఖైదీల విడుదలపై చర్చలకు సిద్ధమేనని హ్యాంగ్ హనోయ్ చెప్పినట్టు ఆ ప్రతినిధి వివరించారు.

అమెరికా కనక సేనల ఉపసంహరణ తేదీ నిర్ణయిస్తే యుద్ధ ఖైదీలను హనోయ్ విడుదల చేస్తుందని స్పష్టంకాక పారిస్‌నుండి వచ్చిన డెమొక్రాటిక్ సభ్యుడు లెగెట్ కూడా చెప్పారు.

ఆగస్టు 31 లోగా పి.ఎస్.పి. ఎస్.ఎస్.పి.ల లీనీకరణ

జార్జి ఫెర్నాండెజ్ ప్రకటన

బొంబాయి, జూన్ 9 (యు.ఎన్ ఐ)

ఆగస్టు 31వ తేదీలోగా సంయుక్త సోషలిస్టుపార్టీ ప్రజా సోషలిస్టు పార్టీల లీనీకరణ తప్పకుండా సాధ్యం కాగలదని ఎస్.ఎస్.పి. ప్రధాన కార్యదర్శి జార్జి ఫెర్నాండెజ్ నేడు ఇక్కడ తెలిపారు

ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ జార్జి ఫెర్నాండెజ్ ఈ వాదాలతంలోగా ఢిల్లీలో ఉభయపార్టీల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు లీనీకరణకు సంబంధించిన పత్రాలపై సంతకాలు చేస్తారని తెలిపారు.

కొత్తగా ఏర్పరచే ఈ పార్టీలో ఎస్.ఎస్.పి. పి.ఎస్.పి. భారత సోషలిస్టుపార్టీ సభ్యులేకాక అధికార కాంగ్రెస్‌తో సహా మరికొన్ని పార్టీలలోనివారు కూడా చేరుతారని ఫెర్నాండెజ్ అన్నారు.

ఉభయపార్టీల లీనీకరణను వ్యతిరేకించేవారు ప్రధాని ఇందిరాగాంధీ అధికారాన్ని బలపరచకూడదనీ లోక్‌సభనివారపు తారని, బలీయమైన ప్రతిపక్షం లేకపోవడంవల్ల ప్రధాని ఇందిరాగాంధీ సాగించే చర్యలకు అడ్డులేకుండా పోతున్నదని స్టేట్ బ్యాంక్‌ఆఫ్ ఇండియా మోనంకేసు, ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని తిరిగిప్రవేశపెట్టడం, బంగ్లాదేశ్‌ను గుర్తించకపోవడం, ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను ప్రతిపాదించడం అవి జరిపిన చర్యలని ఫెర్నాండెజ్ వివరించారు

స్టేట్‌బ్యాంకు మోనంకేసుపై పార్లమెంటరీ విచారణను జరిపించాలని ఇంకా ఎన్నో రహస్యాలు బయల్పడవచ్చని కమ్యూనిస్టుపార్టీ ఒకవైపుప్రెవెంటివ్ డిటెన్షన్‌ను వ్యతిరేకిస్తూ, కేరళ, పశ్చిమబెంగాల్‌లలో ఇందిరాగాంధీ పార్టీ ప్రభుత్వాన్ని అది బలపరుస్తున్నదని ఆయన విమర్శించారు.

పరభాషలలో గ్రంథాలు రచించిన వారికి బహుమతులు

న్యూఢిల్లీ, జూన్ 9 (యు.ఎన్ ఐ)

1970-71 లో రచయితలు తమమాతృభాషలోను, హిందీ, సంస్కృతాలలోను కాక ఇతర భారతీయ భాషలలో రచించిన 17 గ్రంథాలకు వారి ప్రకటనకు కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ బహుమతులకోసం ఎంపిక చేసింది.

జాతీయ సమైక్యత పెంపొందించేందుకు, ప్రజల ఇతర భాషలు నేర్చుకోడానికి ప్రోత్సాహం ఇచ్చే నిమిత్తం ఈ బహుమతులు ఏర్పాటు చేసారు

ఇద్దరు తెలుగు రచయితలు, ఒక రచయిత కన్నడంలో వ్రాసిన రచనలకు వ్యాసానికి బహుమతులు లభించాయి, వివరాలివి: 'అంతర' నవల రచయిత్రి శ్రీమతి సావిత్రీదేవినాయుడు

'దుర్గాగ్రహ' (నాటకం) రచయిత్రి శ్రీమతి ఎస్ ఎస్. వెంకటసుబ్బారావు

'లెనిన్-గాంధీ' (వ్యాసం) రచయిత శ్రీ కె ఎస్. శర్మ.

తెలుగు మాతృభాషగాగల శ్రీ ఎం ఎస్. కళ్యాణసుందరం తమిళంలో రచించిన నవల "ఇరుపూడి వరుషంగళ్" కు బహుమతి లభించింది

'మనుగుడారితే' అన్న తెలుగు నాటకాన్ని రచించినందుకు ఒరియా రచయిత శ్రీ ఎస్. డి. విజయబాబుకు, తెలుగులో 'ఆదార్శ జగదీశ్ చంద్రబోసు' అన్న కవితను రచించిన కన్నడ రచయితకు ప్రతివాది భయంకర శ్రీ వేదాంతాచారికి కూడా ఈ బహుమతులు లభించాయి

ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీ స్థాపనపై జర్మన్‌తో ఒప్పందం కుదరని స్థితి

న్యూఢిల్లీ, జూన్ 9 (యుఎన్ఐ)

భారత-జర్మన్ దేశాలు అమ్మోనియా ఉత్పత్తికోసం సంయుక్తంగా నెలకొల్పే కర్మాగారం విషయంలో ఒక నిర్ణయానికి రాలేకపోయాయి. ఉత్పాదనకు కి మొత్తం ఉత్పత్తి, మార్కెటింగ్, భారతీయ పరిశ్రమల ఉపయోగం మున్నగు అంశాలపై ఏకాభిప్రాయం కుదరలేదు.

పెట్రోలియంశాఖ మంత్రి శ్రీ త్రిదిబ్ సేన్ రాజ్యసభలో శ్రీ ఎం. కె. మేహతా ప్రశ్నకు సమాధానంగా ఈ విషయం తెలియజేసారు.

1973-74లో దేశంలో 2 లక్షల టన్నుల రసాయనిక ఎరువులతో భారత ఏర్పడవచ్చునని శ్రీ మెహతా వెలిబుచ్చిన సందేహాన్ని శ్రీ సేన్ తిరస్కరించారు.

1975-76 నాటికి దేశం రసాయనిక ఎరువుల విషయంలో స్వయం సమృద్ధి వంతం కావచ్చునని ఆయన అన్నారు

బంగ్లాదేశ్ నాయకులకు ఢాకా న్యాయస్థానం పరోక్షంగా [illegible]

కరాచి, జూన్ 9

ఢాకాలోని ప్రత్యేకసైనిక బంగ్లాదేశ్ ప్రధాని తాజుద్దీన్ పదిహేను సంపత్సరాల కఠిన పరోక్షంగా విధించినదని కారపర్గాలు తెలిపాయి.

మరికొందరుగురు అవామీలీగ్ నాయకులు కూడా ఢాకా సైనిక న్యాయస్థానం శిక్షలు విధించిన మిగతా అవామీ నాయకులు తుఫేల్ అహ్మద్, ఢాకావిద్యార్థి సంఘం అధ్యక్షుడు సజ్జల్ ఇస్లామ్ మైనస్‌సింగ్ డిప్యూటీ అబ్దుల్ మన్నాన్ ఢాకానుండి పూర్వం వెలువడే "దిపీలీ" పత్రిక యజమాని అజుల్ లహామాన్

అవామీలీగ్ ప్రధాన కార్యదర్శి షేక్ ముజిబుర్ రహమాన్ ఇంకా పాకిస్తాన్‌లో నిర్బంధంలో ఉన్నారు అయినప్పటికీ ఢాకా సైనిక న్యాయస్థానం ఇంకా విచారించలేదు.

విమాన ఉద్యోగుల విదేశయాత్రలపై లెవీ విధించరాదని విజ్ఞప్తి

బొంబాయి, జూన్ 9 (యు ఎన్ ఐ, పి టి ఐ)

విదేశ యాత్రలకు 30 శాతం లెవీ విధించాలని బడ్జెట్‌లో చేసిన ప్రతిపాదన నుండి తమకు మినహాయింపు నివ్వాలని విమానయాన సంస్థల ఉద్యోగుల ప్రతినిధులు ఒక సమావేశంలో కేంద్ర ఆర్థిక మంత్రిత్వాన్ని అభ్యర్థించారు.

దీని ప్రభావం ఉద్యోగులపై తీవ్రంగా పడుతుందని [illegible]

లారీ లోయలో పడి పదిమంది మృతి

హైదరాబాద్, జూన్ 9 (యు.ఎన్.ఐ, పి.టి.ఐ)

చిత్తూరు జిల్లాలోని పార్వతీ కొండలలో గత సోమవారంనాడు ఒక లారీ లోయలో పడిపోయిన ప్రమాదంలో పది మంది మృతి చెందారు. మరో 12 మందికి గాయాలు తగిలాయి.

ప్రమాదానికి గురైన వారిలో 6 మంది అక్కడికక్కడే మృతి చెందారు. మిగతా ఇద్దరు మదనపల్లి ఆస్పత్రిలో మృతి చెందారు.

గాయపడినవారిలో మిగతా వారినందరిని తిరుపతి ఆస్పత్రిలో చేర్చారు.

చందనపు కర్రను రవాణా చేసేందుకు అటవీశాఖ ఒక లారీని ఏర్పాటు చేసింది లారీలో సరుకు నింపిన తరువాత ఇద్దరు అటవీశాఖ అధికారులు, పదిమంది వాచ్ మన్ లు, లారీ డ్రైవరు, క్లీనరు అందులో ప్రయాణం చేస్తున్నారు.

ల

ఆంధ్రభూమి

నిజాం గోల్డ్ కప్:

గోవా వాస్కో జట్టుపై ఏ. జి. ఆఫీసు విజయం

హైదరాబాద్, జూన్ 9 (పి.టి.ఐ)

గోవాకుచెందిన ప్రఖ్యాత ఫుట్‌బాల్ క్రీడాకారులఖ్యాతం వాస్కోక్లబ్‌జట్టును స్థానిక 'బి' డివిజన్ బాటవియన్‌లైన అడాంటెంట్ జనరల్ రిక్రియేషన్‌క్లబ్ ఓట ఓడించి నిజామ్ గోల్డ్‌కప్‌ఫుట్‌బాల్ పోటీలలో క్వార్టర్‌ఫైనల్స్‌కు చేరుకున్నారు.

నెడు ఈ ఉభయజట్లమధ్య జరిగిన ప్రీక్వార్టర్‌ఫైనల్స్‌పోటీ అత్యంత ఆసక్తి దాయకంగా సాగినది. గెలిచినజట్టురెండు గోల్సుచేయగా వాస్కోజట్టు ఒక్కగోలు కూడా చియ్యలేకపోయింది. రెండింటికి రెండుగోల్సూ ఆటచివరి అయిదు నిమిషాలో అయినవి. మొదటిగోలును లెఫ్ట్ అవుట్ మహామూద్ కొట్టగా రెండవ గోలును సెంటర్‌ఫార్వర్డ్ రత్నంకొట్టారు

రెండవసగంలోని 14వ నిమిషంలో వాస్కోజట్టు పెనాల్టికిక్‌ను గోలుగామార్చు కునే అవకాశం లభించినా విఫలులైనారు.

జాన్‌ప్లేయర్ టెన్నిస్ పోటీలో అమృతరాజ్ మూడవరౌండుకు రాక

నాటింగామ్, ఇంగ్లాండ్ జూన్ 9 (రాయిటర్)

ఇక్కడ జరుగుతున్న జాన్‌ప్లేయర్ టెన్నిస్ పోటీలో పనజేశానికి చెందిన ప్రపంచవిఖ్యాత టెన్నిస్ క్రీడాకారుడు అమృతరాజ్ బ్రాజిలుకుచెందిన ఒలివాను ఓడించి మూడవరౌండుకు చేరుకున్నారు. స్కోరు 6-2, 6-0.

పాక్‌క్రీడాకారులలో సైతం కర్కశత్వం

బ్రమింగామ్, ఇంగ్లాండ్ జూన్ 9 (రాయిటర్)

ప్రస్తుతం భారతదేశంలో ఆశ్రయం పొంది కలరావ్యాధితో బాధపడుతున్న తూర్పుబెంగాల్ శరణార్థుల సహాయార్థం విరాళాలు సేకరించడానికిగాను నిన్న మాంచెస్టర్‌లో పాకిస్తాన్ క్రికెట్ టెస్టుసందర్భంగా క్రీడాకారుల సంతకాలు గల 'బాల్'ను వేలంవెయ్యడానికి పూనుకున్నప్పుడు. పాకిస్తాన్ క్రీడాకారులు నిరాకరించారు

బ్రమింగామ్ లార్డ్‌మేయర్ విక్టర్ టర్నర్, 'బాల్'ను వేలంవేయక ముందు క్రీడాకారుల సంతకాలు తీసుకోవడానికి ప్రయత్నించి విఫలుడైనాడు. ఇంగ్లాండు క్రీడాకారులందరూ సంతకాలు చేశారు.

సంతకాలుచెయ్యడం మానవకారుణ్య దృష్టితోనేకాని, దీనిలో రాజకీయాలేమీ లేవని, పాకిస్తాన్ క్రీడాకారులు సంతకాలు చేసిఉంటే వారి దేశప్రతిష్ఠ పెరిగిఉండే దని విక్టర్ టర్నర్ ప్రకటించారు.

పాక్‌మల్లులతో కుస్తీకి భారతకేసరి సవాల్

న్యూఢిల్లీ, జూన్ 9 (యు ఎన్.ఐ)

ప్రస్తుతం స్వంతపనిమీద కరాచీలో ఉన్న భారతకేసరి శ్రీ మెహర్‌దీన్ పాకిస్తాన్ మల్లులను స్టేజియిలులోగానీ, ఇండియన్ స్టయిలులోగానీ కుస్తీపట్టడు ముందు కురావలసిందని నవాలుపెనినట్లు కరాచీ నుండి వెలువడే జంగ్‌పత్రిక ప్రచురించినది.

అయితే ఇంతవరకు మెహర్‌దీన్ నవాలును ఎదుర్కొన్న ప్రఖ్యాత పాకిస్తానీ మల్లయోధుడెవరూ కానరాలేదు. అయితే అనేకమంది పేరులేనివారు నవాలును ఎదుర్కొంటామని ముందుకువచ్చారుకాని కుస్తీపోటీల ప్రపంచంలో తన స్థాయికి వారు సరిపోరని వారితో కుస్తీకి మెహర్‌దీన్ నిరాకరించారు

సైకిలుపై దేశాటనం

బొంబాయి జూన్ 9 (యు.ఎన్.ఐ)

సైకిలుపై భారతదేశయాత్రకు బయలుదేరిన ఇద్దరు సైకిలిస్టులు సంతోష్‌కుమార్ జార్, సుబోధ్‌కుమార్‌కుందూ నిన్నరాత్రి బొంబాయికి చేరుకున్నారు.

కలకత్తానుండి 1970 డిసెంబరు 14న బయలుదేరిన వీరిద్దరూ 13,500 కిలోమీటర్లు సైకిల్‌మీద ప్రయాణం చేశారు. సైకిళ్లకు ఉపకరించేరోడ్ మ్యాపును సిద్ధంచేయాలని సంకల్పించినట్లు వారు తెలిపారు.

బంగ్లాశరణార్థులకు ఆంధ్ర యూనివర్సిటీ ఐదులక్షల విరాళం

న్యూఢిల్లీ, జూన్ 9 (పి.టి.ఐ)

బంగ్లాదేశ్ శరణార్థులవునరావాసానికై నేడు ఆంధ్రయూనివర్సిటీ అధ్యాపకులు, నేడు మరి ఐదులక్షల రూపాయల విరాళం పంపినారు

యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ బుల్లయ్య నేడు యీ విరాళాన్ని కేంద్ర విరాళాల మంత్రి శ్రీ సిద్ధార్థశంకరరాయ్‌కు పంపారు.

వైమానిక దళ శిక్షణ కేంద్రం

మొదటి జట్టుకు శిక్షణ పూర్తి

హైదరాబాద్, జూన్ 9

నగరంలో యీ సంవత్సరంజనవరిలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం జరిపిన వైమానికదళ పరిషత్తు యీ ఆరునెలల స్వల్పకాలంలోనే అత్యంత గణనీయమైన అభివృద్ధిని సాధించిఉత్తమ వైమానికదళ శిక్షణ కేంద్రంగా రూపొందింది. ఆరంభంలో కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికి ఎయిర్ కమాండర్ జె. డి. ఏక్విన్ మార్గదర్శకత్వం క్రింద భారత వైమానికదళం తాలూకు విమానదోదకుల శిక్షణ కార్యక్రమాన్ని త్వరితంగా నిర్వహించారు. 107వ శిక్షణ తరగతులకు హాజరయిన మొదటి జట్టులోని అభ్యర్థులు విమానదోదకులుగా పూర్తిశిక్షణ పొందారు.

ఈ సందర్భంగా యీ నెల 12వ తేదీ శనివారం వీరికి పీడ్కోలు చెప్పడం జరుగుతుంది.

మిర్యాలగూడెంలో ఆహార కార్పొరేషన్ రైస్ మిల్లు

మద్రాసు, జూన్ 9 (యు ఎన్.ఐ)

ఆహార కార్పొరేషన్ దక్షిణాదిలో త్వరలో మూడు రైస్ మిల్లులను నెలకొల్పనున్నదని కార్పొరేషన్ ప్రాంతీయ విభాగం మేనేజరీ శ్రీ కె. వి. రామనాథన్ నేడు ఇక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్‌లోని మిర్యాలగూడా, నల్లెనపల్లిలో, తమిళనాడులోని చిదంబరంలో మొత్తం మూడు మిల్లులను నెలకొల్పదలచినట్లు ఆయన తెలియజేసారు ఒక్కొక్క మిల్లులో రోజుకు నాలుగు టన్నుల వరి ధాన్యం మరపట్టవచ్చని ఆయన చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో రెండవపంటకాలంలో ఆహార కార్పొరేషన్ రెండున్నర లక్షల టన్నుల బియ్యం ఖరీదు చేస్తుందని ఈ మొత్తంలో 45 వేల టన్నుల బియ్యం ఇప్పటికే ఖరీదు చేసినదనీ రైతుకు గిట్టుబాటు ధర లభించేట్టుగా చూడడానికై కార్పొరేషన్ ఈ కొనుగోలు సాగిస్తున్నదనీ కార్పొరేషన్ తరపున సహకార సంఘాలు ఈ బియ్యం ఖరీదు చేస్తున్నాయని శ్రీ రామనాథన్ తెలియచేసారు.

మంత్రుల పర్యటనలు

సమాచార పౌరసంబంధశాఖామంత్రి శ్రీ ఎ. వాసుదేవరావు జూన్ 16న హైదరాబాదునుంచి వరంగల్లువెళ్లి అక్కడ జిల్లా బి.ఎడ్ పి.ఆర్ ఒలు రేడియో టెక్నీషియనుల సభలో ప్రసంగిస్తారు. జూన్ 17న కరీంనగరం జూన్ 18న నిజామాబాదు జిల్లాలకు చెందిన బి.ఎడ్ పి.ఆర్ ఒలు, రేడియో టెక్నీషియనుల సభలో ప్రసంగిస్తారు అయిన జూన్ 19న రాజధానికి తిరిగివస్తారు.

సమాచారశాఖామంత్రి తిరిగి జూన్ 19న విజయవాడ వెళ్తారు. పదునాలుదినం రోజులు అక్కడ పత్రికా విలేకరులకు వెల్లడిస్తారు అయిన జూన్ 21న హైదరాబాదుకు తిరిగివస్తారు

తండ్రినీ, తనయుణ్ణీ బలిగొన్న సర్పం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

నికిందరాబాద్, జూన్ 9

పాత అల్వాలలో తండ్రినీ, తండ్రి



మందా రామయ్య

కర్మలు పూర్తిచేసిన తరువాత తన యుణ్ణి ఒకసర్పం బలిగొన్నది.

మిలిటరీలో పనిచేస్తున్న మందా రామయ్య ఒక రాత్రి తన ఇంట్లో గాఢంగా నిద్రిస్తూ ఉండగా పాము కరచింది. బాధతో విలవిలనున్న రామయ్యను ఆస్పత్రిలో చేర్చగా మర్నాడు మరణించాడు

మూడవరోజు కర్మపూర్తి చేసినతరువాత అదేరాత్రి కొడుకు కృష్ణారావు కూడా ఇదేవిధంగా మృత్యువు పాలపడ్డాడు.

మూడురోజుల క్రితం తండ్రిని పాము కరచిన గదిలోనే అన్నదమ్ములిద్దరు గాఢంగా నిద్రస్తూ ఉండగా అన్న కృష్ణారావుకు మెదలో ఎదోకుట్టినట్టయినదని మెడను తరిమిచూడగా పెద్దగా తగిలింది. దాన్ని అట్లాగేదక్కో పట్టుకొని తమ్ముణ్ణి నిద్రనుండి లేపి లైటు వేయమన్నాడు లైటువేసి అ కాంతిలో చూడగా చేతిలో ఉన్న పెద్ద పాము చేతిపై ఇంకా కాట్లు వేస్తున్నది. భయపడి క్రింద వదచేసాడు. ఇదంతా ఒక క్షణంలో జరిగిపోయింది.

అల్మైరా ప్రక్కగా ప్రాకుతున్న పామును తమ్ముడు చూచి కర్రతో బాది పామును చంపివేసాడు

ఈలోగా కృష్ణారావును హడావుడిగా తీసుకొని వెళ్లి అస్పత్రిలో చేర్చారు. కాని అతను కూడా మర్నాడే మరణించాడు.



కృష్ణరావు

పాలస్తీనా రాజకీయ పరిష్కారానికి ప్రయత్నం యూహ్యాఖాన్‌పై ఒత్తిడి

అమెరికా నాయకులకు జాతీయ పక్షాల విజ్ఞప్తి

న్యూయార్క్, జూన్ 9 (పి.టి.ఐ)

బంగాదేశ్ విషయంలో రాజకీయ పరిష్కారం చేసుకోవాలని ప్రెసిడెంట్ యాహ్యాఖాన్‌మీద ఒత్తిడి తీసుకురావడానికి అమెరికా ఇదివరకే కొన్ని చర్యలు గైకొన్నదని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నిన్న ఇక్కడ టెలివిజన్‌ఇంటర్‌వ్యూలో అన్నారు.

బంగాదేశ్ పరిస్థితిని గురించి ప్రపంచ నాయకులకు వివరవర్చడానికి పర్యటన జరుపుతున్న సర్వోదయ నాయకుడు ప్రస్తుతం అమెరికాలో ఉన్నారు.

అమెరికా విదేశాంగశాఖ సహాయ మంత్రి జోసెఫ్‌సిస్కోతో ఆయన నిన్న సమావేశాలు జరిపారు

పాకిస్తాన్‌కు అమెరికా సహాయం నిలిపివేయాలని కోరారా అని ప్రశ్నించగా శ్రీ జయప్రకాశ్ అవునని సమాధానంచెప్పారు అయితే సిస్కోఏమన్నారో ఆయన చెప్పలేదు

అమెరికా ప్రభుత్వం బంగ్లాదేశ్ పరిస్థితి తీవ్రతను గమనించినదని ఏదో చేయాలని గట్టిగా యోచిస్తున్నదని నాకు నమ్మకం కలిగింది. కొన్ని చర్యలు ఇదివరకే తీసుకున్నారు.అనికూడా ఆయనఅన్నారు

శ్రీ జయప్రకాశ్ ఇక్కడ ఆనదికార ప్రముఖులను ముఖ్యంగా కలుసుకొంటున్నారు.

భారత విదేశాంగ మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ వచ్చే వారం ఇక్కడికి వస్తున్నారు. జూన్ 15 న ఉదాంతిని కలుసుకొని 16న వాషింగ్టన్ వెళ్లి అక్కడ విదేశాంగ మంత్రి విలియమ్‌రోజర్స్‌ను కలుసుకుంటారు. జూన్ 17 న నేషనల్ ప్రెస్ క్లబ్‌లో మాట్లాడి మధ్యాహ్నం ప్రెసిడెంట్ నిక్సన్‌ను కలుసుకుంటారు.

కాందిశీకుల సమస్యను మానవతా దృష్టితో చూడాలని, ఒక్క భారత దేశం మాత్రమే ఆ సమస్యను పరిష్కరించాలదని ఆయన అన్నారు.

పాకిస్తాన్‌కు ఆర్థిక సహాయాన్ని నిలిపివేయడం ద్వారా యాహ్యాఖాన్‌ను వినాశకర విధానాల నుండి మళ్లించాలని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నానని శ్రీ జయప్రకాశ్ ఇంటర్వ్యూలో చెప్పారు యాహ్యాఖాన్ రాజకీయ ఖైదీలను విడుదలచేసి వారితో సంప్రతింపేట్టు చూడాలని కూడా ఆయన వివిధ దేశాల నాయకులను కోరుతున్నారు

షేక్ ప్రెసిడెంటు షేక్ ముజీబుర్ రహమాన్‌ను విడుదల చేసి రాజకీయ పరిష్కారం కుదుర్చుకోనట్లయితే బంగ్లాదేశ్ దక్షిణ ఆసియా శాంతికి సమస్యగా పరిణమించగలదని శ్రీ జయప్రకాశ్ హెచ్చరించారు

మల్‌హోత్రాకు జామీన్ మంజూరు

న్యూఢిల్లి, జూన్, 9 (పి.టి.ఐ)

రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ కేషియర్ శ్రీ వి. పి. మల్‌హోత్రాకు జిల్లా సెషన్స్ జడ్జి శ్రీ ఆర్. ఎస్. బి. అగర్వాల్ జామీన్ మంజూరు చేశారు.

కేసు విచారణ జరుపుతున్న మేజిస్ట్రేటుకు సంతృప్తికరమైన విధంగా 50 వేల రూపాయల జామీను అంటే మొత్తానికి ఇద్దరి హామీ కర్తలను ఇచ్చేవిషయంలో మల్‌హోత్రాను విడుదల చేయాలని జడ్జి ఉత్తర్వు చేశారు.

ముస్లింలీగ్ రహస్య రికార్డులు ముక్తిఫౌజు స్వాధీనం

ముజీబ్‌నగర్, జూన్ 9 (పి.టి.ఐ)

పాకిస్తాన్ ముస్లింలీగ్, జమాతే ఇస్లామీ సంస్థల కార్యకలాపాలకు సంబంధించిన రహస్య రికార్డులు, పత్రాలు ముక్తిఫౌజు స్వాధీనంలో ఉన్నాయని బంగ్లాదేశ్ ప్రభుత్వ అధికారి ఒకరు చెప్పారు

అనేక మంది ప్రభుత్వోద్యోగులుబంగ్లాదేశ్ ప్రభుత్వ ఆదేశంపై డ్యూటీలో చేరి వీటిని తరలించుకు వచ్చారు.

తమ పని నెరవేర్చిన ఉద్యోగులు విముక్త ప్రాంతాలకు తరలివెళ్లిపోయారు.

ఇంకా కొందరు ఉద్యోగులు ఉన్నారని తమ పని పూర్తి కాగానే వీరూ విముక్తి ప్రాంతాలకు వెళ్లిపోతారని ఆయన వివరించారు.

ఈ పత్రాలను పూర్తిగా పరిశీలించిన అనంతరం ముక్తిఫౌజు ముస్లింలీగ్ నిర్వాహులపై చర్యలు ప్రారంభిస్తుందనిఆయన తెలియ జేసారు.

చేనేత పనివారల సంక్షేమానికై సంస్థ ఏర్పాటుకు పరిశీలన

హైదరాబాద్, జూన్ 9

చేనేత పనివారలకు తగిన సహాయ సౌకర్యాలు కల్పించడానికి ఒక సంక్షేమ సంస్థను స్థాపించే విషయమై రాష్ట్ర ప్రభుత్వము పరిశీలిస్తున్నదని రాష్ట్ర చేనేత శాఖా మంత్రి శ్రీ ఎ. భగవంతరావు తిరుపతిలో ఇదివల జరిగిన ఆంధ్ర, హైదరాబాదు కేంద్ర చేనేత సహకార సంఘాల ఎగ్జిక్యూటివ్ కమిటీల సభ్యులసమావేశంలో చెప్పారు

చేనేత పారిశ్రామికుల సమాజంలో బలహీనవర్గాలకు చెందినవారు వారిఆర్థిక సాంఘిక పరిస్థితులనుగురించి భోగట్టాసేకరించబడుతుంది. చేనేత పరిశ్రమకు సంబంధించి అన్ని విషయాలను కూలంకషంగా చర్చించి తెలుసుకోనడానికిచర్చాగోష్ఠుల ఏర్పాటుచేసి ఈ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార మార్గాలు సూచించాలని మంత్రి చెప్పారు

వినిమయ వస్తువుల ఉత్పత్తిపట్ల శ్రద్ధ వహించాలని శ్రీ భగవంతరావు సలహా ఇచ్చారు.

ఆంధ్ర చేనేత పనివారల సహకార సంఘం అధ్యక్షులు శ్రీ టి. రామకృష్ణయ్య హైదరాబాదు కేంద్ర సహకార సంస్థకు చెందిన శ్రీ శ్రీరాములు, శాసన మండలి సభ్యులు శ్రీ ఎ కోటయ్య కూడా చేనేత పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను గురించి ప్రసంగించారు.

టాక్సీ ఆటోరిక్షాల చార్జీల హెచ్చింపుపై వచ్చేనెలలో పరిశీలన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 9

పెట్రోలుధరలుపెరగడంవల్ల టాక్సీలు ఆటోరిక్షాల చార్జీలు పెంచాలనే విజ్ఞప్తిని గూర్చి అఖిల భారత రవాణా అభివృద్ధి మండలి సమావేశంలో చర్చిస్తారని రాష్ట్ర రవాణా వ్యవహారాలమంత్రి డాక్టర్ లక్ష్మీ నరసయ్య చెప్పారు.

టాక్సీ, ఆటోరిక్షా యూనియన్ల నాయకులనుండి చార్జీలు పెంచాలని విజ్ఞప్తులు వచ్చాయని, అయితే దానిని అఖిలభారత స్థాయిలో చర్చించవలసి ఉన్నదనిమంత్రి చెప్పారు.

బంగ్లాదేశ్ శరణార్థుల సమస్యపై మానవతా దృష్టితో పరిశీలన

అంతర్జాతీయ కార్మిక మహాసభలో కేంద్రమంత్రి ఖాదిల్కర్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 9

జెనీవాలో అంతర్జాతీయ కార్మిక మహాసభ తాలూకు 55వ సమావేశంలో పనంగిస్తూ భారత ప్రభుత్వ కార్మిక పునరావాస కల్పన శాఖ మంత్రి, భారతీయ ప్రతినిధివర్గం నాయకులు అయిన శ్రీ ఆర్.కె ఖాదిల్కర్ 'తమ సర్వస్వం కోల్పాయి బంగ్లాదేశ్ నుంచి భారత దేశానికి వచ్చిన శరణార్థులలో అధిక సంఖ్యాకులయిన కార్మికులు, వ్యవసాయదారుల సమస్యలను మానవతా దృష్టితో పరిశీలించవలసిందిగా' విజ్ఞప్తి చేశారు.

వారికి పునరావాస సౌకర్యాలు కల్పించడంలో భారత ప్రభుత్వం, ప్రజలు శక్తి వంచన లేకుండా కృషి చెస్తున్నారనీ, కానీ నిరంతరంగా శరణార్థులు రావడం వల్ల భారతదేశం ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తున్నదనీ అందువలన సాంఘిక సుస్థిరతకు భంగం కలిగే ప్రమాదం ఉన్నదనీ ఆయన అన్నారు కేవలం చర్చలు జరిపినందువలన ప్రయోజనంలేదనీ. వా స్తవాలను పరిశీలించాలనీ, అందుకోసమే ఈ దారుణ విషాదకర సంఘటనలను గురించి తాము ప్రస్తావించవలసి వచ్చిందని కూడా ఆయనఅన్నారు

వివిధ దేశాలు సాధిస్తున్న అభివృద్ధి విషయంలో కన్పిస్తున్న వ్యత్యాసాలను గురించి మాట్లాడుతూ శ్రీ ఖాదిల్కర్ పేదరికం పీ డించిన దేశాలలో ఉన్న ఇతర పాంతాలలో అభివృద్ధి ప్రమాదకరం అని 1944లో చేసిన తీర్మానాన్ని సభ్యుల దృష్టికి తెచ్చారు. పట్టణాలలో నివసించే కార్మికులతోపాటు గ్రామీణ ప్రాంతాలలోని కార్మికుల సమస్యల పరిష్కారం విషయమై కూడా అంతర్జాతీయ కార్మిక సంస్థ శ్రద్ధవహించాలని ఆయన అన్నారు.

పాకిస్తాన్‌లో వాణిజ్య కార్యకలాపాల స్తంభన

కరాచి, జూన్ 9 (రాయిటర్)

వందరూపాయలు, పదివందలరూపాయలనోట్లు ఇకపై చెల్లవని నిర్ణీత కాలంలోగా వాటిని మార్చుకోవాలని పాకిస్తాన్ ప్రభుత్వం చేసిన ప్రకటనతో ప్రజలవద్దగల పెద్దనోట్లను మార్చుకునేందుకు బ్యాంకులవద్ద సుదీర్ఘమైన వరుసలలో నిలబడడంలో పాకిస్తాన్‌లో నిన్న వాణిజ్య కార్యకలాపాలు స్తంభించిపోయాయి.

ప్రజలు బ్యాంకులలో జమకట్టిన పెద్ద నోట్లకు తగిన మొత్తాన్ని ప్రభుత్వం తిరిగి చెల్లిస్తుంది. అయితే దీనిని ఎప్పుడు చెల్లించే దీ వివరించలేదు.

ప్రజలదానికి పెద్దనోట్లను జమకట్టుకుని వాటికి రసీదు లిస్తారు.

పెద్దనోట్లు చలామణిలోనుండి తొలగిస్తూ నిన్న పాకిస్తాన్ స్టాక్ ఎక్స్ఛేంజిలో షేర్లు పుట్టాయి.

పెద్దనోట్లు స్వాధీనం చేసుకోడానికి బంగ్లా ప్రజల విముఖత

ముజీబ్‌నగర్, జూన్ 9 (పి.టి.ఐ)

ఐదువందలు, వందరూపాయలనోట్లను స్వాధీనం చేయాలని పాకిస్తాన్ ప్రభుత్వం జారీచేసిన ప్రకటనను బంగ్లాదేశ్ ప్రజలు పెడచెవిని పెట్టారు,

ఈ నోట్లను స్వాధీనంచేస్తేవాటిబదులు తమకు వచ్చేదేమీ ఉండదని ప్రజలు భావిస్తున్నట్లు తెలిసింది.

రూపాయి విలువతగ్గింపునకు భద్రతా చర్యగా ప్రామిసరీ నోట్లన్నింటినీ నాశనం చేయాలని పాకిస్తాన్ ప్రభుత్వం సంకల్పించినదని అవామీలీగ్ సీనియర్ నాయకుడు వలియుర్‌జారీ చౌధురి పత్రికా విలేకరులతో అన్నారు

తమ వద్దనున్న పెద్ద నోట్లకు బంగ్లాదేశ్ ప్రభుత్వం పూ రివిలువ ఇస్తుందని బంగ్లా ప్రజలు దృఢ విశ్వాసంతో ఉన్నారని ఆయన తెలిపారు.

వెనుకబడిన జిల్లాలలో కొత్త పరిశ్రమలకు అదనపు రాయితీలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 9

వెనుకబడిన జిల్లాలుగా ఇటీవల ప్లానింగ్ కమిషన్ పేర్కొన్న ఎనిమిది జిల్లాలలో ప్రైవేటురంగంలో కొత్తగా నెలకొల్పే పరిశ్రమలకు సరసమైన ధరలకు ప్రభుత్వ స్థలాలను కేటాయించడం లేదా, విక్రయించడం, ప్రభుత్వపెట్టుబడి సంస్థలద్వారా ఆర్థిక సహాయంవంటిప్రత్యేక సదుపాయాలను రాష్ట్రప్రభుత్వం కల్పిస్తుంది

నల్లగొండ, మెదక్, మహబూబ్‌నగర్, వరంగల్, ఖమ్మం, అనంతపూర్,చిత్తూర్ జిల్లాలను వెనుకబడిన జిల్లాలుగా పేర్కొంటారు.

ప్రస్తుతానికి ఈ ప్రత్యేక సదుపాయాలు నాగార్జునసాగర్, పోచంపాడు, కె సి కెనాల్ ఆయకట్టు ప్రాంతాలలో రామగుండం, కొత్తగూడెం, బొగ్గుగనుల మండలాల్లో కొత్తగా నెలకొల్పే పరిశ్రమలకు మాత్రమే వర్తిస్తాయి.

వెనుకబడిన జిల్లాలలో పరిశ్రమలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సహాయం కాక రాష్ట్రప్రభుత్వంనుండి ఈ అదనపు సహాయం లభిస్తుంది.

1969 జనవరి, 1 వ తేదీ తర్వాత ఉత్పత్తి, ప్రారంభించిన సంస్థల విషయంలోకూడా (50 శాతం అంతకుమించి) విస్తరణకుకూడా రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన సదుపాయాలు వర్తిస్తాయి అయితే ఈ విస్తరణ ప్రస్తుతం ఆసన్నమైన పట్టణం, నగరం, పంచాయతీ కాకఇతర ప్రదేశాలలో ఉండాలి

ఈ సదుపాయాలు వర్తింపచేసే విషయంలో పరిశ్రమలశాఖ డైరెక్టర్ కోరిన కొన్ని వివరణలకు ప్రభుత్వం ఇటీవలి ఉత్తర్వులో వివరీకరణ ఇచ్చినది.

ఐదేండ్లపాటు ఈ పరిశ్రమలకు మిడి పదార్థాలు, యంత్రాలు తయారైన వస్తువులపై విధించే అమ్మకం పన్నును, ఆసంస్థ మొత్తం పెట్టుబడిలో 10 శాతం వరకు బహిర్గతాల పరిమితివరకు మినహాయిస్తారు

పనివారి సంఖ్య ఎంతైనా, 7 లక్షల 50 వేలరూపాయలోపు పెట్టుబడిగల సంస్థలను లఘుపరిశ్రమగా పరిగణిస్తారు. ఉత్పాదక యంత్రాలు, ఫ్యాక్టరీపై పెట్టుబడికి లెక్కలోకి తీసుకొంటారు

ఈ నిబంధనలక్రిందవేసే సహాయాన్ని రాయితీలను అభివృద్ధి గ్రాంటుగా పరిగణిస్తారు.

బంగ్లా కాందిశీకులకు ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉద్యోగుల విరాళం

న్యూఢిల్లీ, జూన్ 9 [యు ఎన్ ఐ]

బంగ్లాదేశ్ కాందిశీకుల సహాయార్థం ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉద్యోగులనుండి సేకరించిన ఐదు వేల రూపాయల విరాళాన్ని వైస్ ఛాన్సలర్ ఎల్. బుల్లయ్య కేంద్ర విద్యామంత్రి సిద్ధార్థ శంకర రేకు పంపారు.

కార్యాలయము

శ్రీ గులామ్ మొయినొద్దీన్‌ఖాన్

బి.ఎ.ఎల్.బి. అడ్వకేట్

నెం॥ 28-2-189/140

మొగల్‌పురా, హైదరాబాద్.

తేది 8-6-1971

ప్రకటన

8 ఎకరములు 8 గుంటల విస్తీర్ణము గల వ్యవసాయ భూమి సర్వే నెంబరు 140 గల భూమిని విక్రయము చేసేటందుకు ఇట్టి భూమియొక్క భూస్వామి శ్రీచంద్రయ్య గారి తండ్రిపేరు శ్రీరామయ్యగారు నివాసము ఉడుముగర హైదరాబాద్‌గారు నారయింటగు శ్రీ లక్ష్మయ్యగారు తండ్రి పేరు శ్రీ ఓరయ్యగారలో ఒప్పందిక చేసియున్నారు కావున నారాయణ్ అధికమైన మొత్తము సంపాదించుటకు (అర్నెస్ట్) రీతిగా వెలలో శ్రీ చంద్రయ్యగారికి చెల్లించియున్నారు.

పైన చెప్పబడిన ఆస్తి నిమిత్తము ఎవరికైన ఏలాటి హక్కు లేదా భాగము లేదా పట్టము గలిగియున్నట్లో ఈ క్రింద సంతకముచేసిన వారిని ఈ ప్రకటన తేదీ నుండి 8 దినములలో కలిసి చూడవలెను. ఇట్లు చేయని ఎడల నార్మల్ కారవాయచేసి శేష విక్రయధనమును చెల్లించిన తరువాత తమపేర విక్రయ పత్రము వ్రాయించుకొని పూర్తి చేసుకొనగలరు

ఏవైన ఆక్షేపణలు ఉన్నచో గడువు జరిగిన తరువాత ఒప్పుకొనబడవు

గులాం మొయినొద్దీన్‌ఖాన్,

ఎడ్వొకేట్.

28/2/189/140

మొగల్‌పురా, హైదరాబాద్-2 (ఆ ప్ర)

(ఆర్. 5921)

హాలు దాంపిడ్(రూఫ్‌నర్

4 టాంలు అల్టీవర్లు 4 టాంలు స్టీల్ వర్లు టాంకు స్టాండ్ సహితంగా టాప్ క్వాలిటీ వెలలో రు 5 వేలు దాటలేదు (బదులు పెట్టగలరు) పట్టణానికి పంపబడును

PRIME TRADERS (AB)

6833, MULTANI DHANDA, N DELHI-55

ఇండి సలాల అమ్మకం

అమీర్‌పేట్ లాలీ బంగ్లా ఎదుట 1600 చ. గజములు

బేగంపేట రైల్వేస్టేషన్ (వద్ద) మెయిన్ రోడ్‌పైన 120 చ గజములు

అమీర్‌పేట, నేచర్‌క్యూర్ ఆస్పత్రి వద్ద 300 చ. గజములు

బంజారాహిల్స్ రోడ్ నెం: 12 లో 1600 చ. గజములు

సంప్రదించండి.

శ్రీ ఎమ్. జహీర్

శ్రీ జి. ఆర్. రెడ్డి

ఇంటి నెం: 7-1-27, అమీర్‌పేట,

హైదరాబాద్. ఫోన్: 83922

వేళలు: ఉ 7-30 నుండి 10-00 గంటలు

సా. 4-30 నుండి 6-30 గంటలు

(SKP)

ఉత్తమ వైద్యము

డాక్టర్ యం. హెచ్. ఖోఖర్

(సెక్సు స్పెషలిస్టు)



ఎట్టివ్యాధులయినను శాశ్వతముగా నివారణ కావలెనన్నచో ఆయుర్వేద పద్ధతి మునే చేయించుకోవలెనుకావున దగ్గరి డాక్టర్ ఖోఖర్ హోమ్ లో వారు (సెక్సు స్పెషలిస్టు)

రోగనిర్ణయముచేసి వీ ఉత్తరము అతి రహస్యముగావుంచబడును అతిమూత్రము మధుమేహము రక్తపోటు సెగ నవాయి (నిలిచిన గవదలేమో చర్మవ్యాధులుమరియు మూలశంక కడుపు ఉబ్బరు మొదలగు వ్యాధులకు డా॥ యం. హెచ్ ఖోఖర్‌ను సంప్రదించండి సమయము ఉదయం 8 నుండి 1 వరకు సాయంత్రం 4 నుండి 9 వరకు

ఖోఖర్ డిస్పెన్సరీ మొదటి అంతస్తు ఆదివారమునాడుకూడా తెరచియుండును

ఖోఖర్ డిస్పెన్సరీ

వారాయణగూడ దివిస్‌మహల్ ఎదుట

హైదరాబాద్ (ఆ ప్ర)

(Khan & Sons)

శాంతినాథ్ ఫ్లైస్

కె. జి.

దబీర్‌పుర, యద్గిరి

కె. జి. ప్రైమరీ తరగతులకు ఎడ్మిషన్లు.

1 నుండి 5వ తరగతి వరకు హిందీ, ఇంగ్లీషు

1-7-1971 నుండి మా పాఠశాలలో బోధన ప్రారంభమగు.

నోటు: (1) యోగ్యులైన అభ్యర్థులకు స్కాలర్‌షిప్, స్కాలర్‌షిప్ యివ్వబడును

(2) రాకపోకల సౌకర్యాలు కూడా గలవు.

కావలెను

హిందీ ఇంగ్లీషు మీడియంలో కె జి నుండి ప్రైమరీ తరగతి వరకు విద్యార్థుల బోధనకై లేడీ ట్రయిన్డ్ టీచర్లు కావలెను:

బేసిక్ ట్రైనింగ్ పొందిన వారికి ప్రాధాన్యత గలదు.

దరఖాస్తులు 14-6-71 లోపు అందజేయవలెను

15-6-71 తేదీ ఉదయం 10-00 నుండి 1-00 గంట మధ్యన స్కూల్ ఆవరణలో ఇంటర్వ్యూకు హాజరు కావలెను

ప్రిన్సిపాల్

(A.A.)

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీబోర్డు

అంతనగరాల్లోని విద్యుత్ వాడకందార్లకు

ప్రకటన

అంతనగరాల్లోని విద్యుత్ వాడకందార్లకు 1971 ఫిబ్రవరి నెల ఆధారంగా మార్చి, ఏప్రిల్, మే నెలలకు కొంతమంది వాడ

రేపే గొప్ప పునః ప్రారంభం

నవజీవన్ ఇంటర్నేషనల్‌వారు:

గైడ్

(కొత్త ప్రింటు)

దర్శకత్వం: విజై ఆనంద్ సంగీతం: ఎస్. డి. బర్మన్

దేవానంద్, వహీదారెహమాన్, కిషోర్‌సాహు

అజంత - సికిందరాబాద్

రోజూ: 3-00, 6-15, 9-30

రేపే ఉదయం 11-30 ఆటతో ప్రారంభం

నయనానందకరమైన నృత్యాలు అపురూపమైన నన్నివేశాలతో ప్రేక్షకుల నుదుటలూగించే చిత్రం



పి.ఎస్.ఆర్.పిక్చర్స్ వారి

కీ॥శ॥ పింజలాగోవిందరావు దర్శకత్వం. కె.ఎస్.ఆర్.దాస్

కీమా దేవరాజ్ సంగీతం సత్యం రచన కృష్ణమోహన్

రామకృష్ణ, విజయలలిత, జ్యోతిలక్ష్మి, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి రాజబాబు, రమాప్రభ

దర్శకత్వం: కె. ఎస్. ఆర్. దాస్ సంగీతం: సత్యం

కపుల్ ప్రభాత్ రీగల్ రాజేశ్వర్

హైదరాబాద్ హైదరాబాద్ ఖైరతాబాద్ సికిందరాబాద్

ఆదివారం వరకు రోజూ 4 ఆటలు: ఉ॥ 11-30, 2-45, 6-15, 9-30

సరోజ్-వరంగల్ సుందర్-ఖమ్మం రాధాకృష్ణ-మహబూబ్‌నగర్

త్వరలో: నిజామాబాద్, కరీంనగర్

శ్రీ పద్మ పిక్చర్స్ రిలీజ్

Prabhat

రోజూ ఉదయం 11-30 ఆట

తిక్క శంకరయ్య

(కొత్త ప్రింటు)

ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి జయలలిత పద్మనాభం. నాగభూషణం.

అప్సర

నేడు

ఉదయం 11-30 ఆట

నవరాత్రి

ఏ. నాగేశ్వరరావు. సావిత్రి. గుమ్మడి జయలలిత. ఉమన. కాంచన

బాలాజీ చిత్రమందిర్

(ముషీరాబాద్)

నేడే చూడండి

ప్రతిరోజూ ఉదయం 11-00 గం.

కుటుంబ గౌరవం

(కొత్త ప్రింటు)

తా॥ ఎన్.టి రామారావు, సావిత్రి వగైరా

రహత్

నేడే చూడండి

ప్రతిరోజూ ఉదయం 10-30గం.

మహాబలుడు

(కొత్త ప్రింట్)

తా॥ కృష్ణ వాణిశ్రీ. త్యాగరాజు, రామదాసు సూర్యకాంతం వగైరా

నోటు శ్రీలత ప్రత్యేక క్లాసు గలదు

రేట్లు 1-50 పైసలు మాత్రం

ఆకాశవాణి

శనివారం

12-6-1971

హైదరాబాద్-ఏ

405.4 మీ (740 కిలోసై.)

62.50 మీ (4800 కిలో సై)

ఉ॥ 6-00 నుండి 7-45 వరకు

42.02 మీ (7140 కిలో సై)

ఉ॥ 8-00 నుండి 9-30 వరకు

42-02 మీ (7140 కిలో సై)

ఉ॥ 9-45 నుండి సా॥ 5-15 వరకు

62.50 మీ (4800 కిలో సై)

సా॥ 5-30 నుండి రా॥ 10-35 వరకు

ఉ॥ 6-00 వందేమాతరం, 6-10భక్తి రంజని 6-40 గానసుధ 7-00 తెలుగులో వార్తలు 7-15 బలరాం పాడుతా: సితార్ 7-45 సంకీర్తనం 8-00 హిందీలో వార్తలు 8-15 అంగ్లములో వార్తలు 8-30 విజయవాడ వలె 9-00 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 ఎస్ ఎస్ శ్రీనివాసన్: వేణువు 1-30 అంగ్లములో వార్తలు 1-40 చిత్రసీమ 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన. చిత్రసీమ 2-30 బాలానందం 3-00 ప్రసార సమాప్తి

విశాఖపట్నం

322.6 మీ (930 కిలో సై)

సా॥ 5-30 నుండి రా॥ 10-35 వరకు

సా॥ 5-30 ఎస్ ఎస్ శ్రీనివాసన్ వేణువు 5-55 ప్రసార విశేషాలు 6-00 అంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15ఉర్దూలో వార్తలు (హైదరాబాద్ కడపటి మాతమే) 6-25 వ్యవసాయదారులకు వార్తాప్రసారం 6-30 గ్రామసీమలు 7-00 తెలుగులో వార్తలు 7-15 వ్యవసాయదారులకు 7-30 గీతమాలిక 7-45 వార్తావాహిని 8-00 లలితసంగీతం 8-15 రేడియో వార్తా ప్రసారం 8-30 చిత్రసీమ 8-45హిందీలో వార్తలు(కడప, విశాఖ పట్టణాలు. మాత్రమే) 9-00 అంగ్లములో వార్తలు 9-15 నాటిక (విజయవాడనుండి రిలే) 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము 11-00 అంగ్లములో వార్తలు 11-05 వాతావరణ సూచన జనగణమన, ప్రసారి సమాప్తి.

కడప

(333.3 మీ 900 కిలో సై)

సా॥ 5-30 నుండి రా॥ 10-35 వరకు

శనివారములు మాత్రము

సా॥ 6-30 నుండి రా॥ 11-05 వరకు

హైదరాబాద్-బి

217.4 మీ (1380 కిలో సై)

ఉ॥ 6-00 వందేమాతరం 6-10 భక్తి సంగీత్ 6-35 హిందీలో వార్తలు 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 ప్రాదేశిక సంగీత్ యువవాణి 7-15 తెలుగులో కార్యక్రమము కర్ణాటక సంగీతం చిత్రసీమ 9-00 ప్రసార సమాప్తి

మ॥ 2-00 ఫిల్మ్‌గానే 2-10 ఉర్దూలో వార్తలు 2-20 సుగం సంగీత్ 2-30 బిస్మిల్లాఖాన్: బృందం షెహనాయ్ 3-00 ప్రసార సమాప్తి

సా॥ 5-30 ఫిల్మ్‌గానే 8-15 జానపద గేయాలు హిందుసానీ సంగీతం ఫిల్మ్‌గానే 8-15 బలరాం పాడుతా: సితార్ 8-45 హిందీలో వార్తలు 9-00 ఫిల్మ్‌గానే 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ఉర్దూలో కార్యక్రమము 10-30 జనగణమన. ప్రసార సమాప్తి

విజయవాడ

357.1 మీ (840 కిలో సై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

ఉ॥ 6-00 నుండి 9-00 వరకు

ఉ॥ 6-00 వందేమాతరం. కులోదయం ప్రసార విశేషాలు 6-10 భక్తి రంజని 6-40 అంగ్లములో వార్తలు 6-45 సూక్తి ముక్తావళి 6-50 పొలంపనులు 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ దేశభక్తి గేయం 7-30 పాలవెల్లి 8-00 హిందీలో వార్తలు 8-15 అంగ్లములో వార్తలు 8-30 వి.రాజేశ్వరి 9-00 ప్రసార సమాప్తి.

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

మ॥ 12-00 నుండి 2-00 వరకు

11-45చిత్రతరంగిణి 12-30కార్మికుల కార్యక్రమము 1-00 హైదరాబాద్ వార్త 1-30 అంగ్లములో వార్తలు 1-40 పన్నెండంటలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, 2-01 పి. రాజేశ్వరి 2-30 ప్రసార సమాప్తి

సా॥ 5-30 హైదరాబాద్ వలె 5-55 స్థానిక ప్రకటనలు 6-00 అంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 సంప్రదాయ సంగీతం 6-25 వ్యవసాయదారులకు వార్తాప్రసారం 6-30 కల్పలత 7-00 తెలుగులో వార్తలు 7-15 పంటసీమలు 7-45 యువభారతి 8-45 హిందీలో వార్తలు 9-00 అంగ్లములో వార్తలు 9-15 దయ్యం నాటిక 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము 11-00 అంగ్లములో వార్తలు 11-05 జనగణమన, ప్రసారి సమాప్తి.

చిలీ మాజీమంత్రి జుజోవిక్ హత్య

సాంటియాగో. జూన్ 9 (ఎ.పి ,రాయిటర్)

వామపక్షవ్యతిరేక రాజకీయనాయకుడు. చిలీ మాజీ మంత్రి అయిన పెరెజ్ జుజోవిక్‌ను నిన్న ముగ్గురు అజ్ఞాత వ్యక్తులు కాల్చివేసారు

ఆ హత్యను పురస్కరించుకొని సాంటియాగో నగరంలోను. రాష్ట్రంలోనూ అత్యవసర పరిస్థితి ప్రకటిస్తు అలెండే నాయకత్వానపల చిలీ ప్రభుత్వం ఉత్తర్వు చేసినది

జుజోవిక్ తన కుమార్తెతో ఒక కారులో వెళ్తుండగా మరి రెండు కార్లలో వచ్చి ఆ అజ్ఞాత వ్యక్తులు కాల్చివేసారు.

అలెండే నాయకత్వాన ప్రస్తుతం ఉన్న మంత్రి వర్గాన్ని అసలు అధికారంలోకి రాకుండా నిరోధించే నిమిత్తం గత అక్టోబరులో ప్రధాన సైన్యాధికారి స్నీడర్‌ను మితవాదులు కాల్చివేసారు.

రాష్ట్రంలో పునరావాస శాఖ డైరెక్టరేట్ ఏర్పాటుకై విజ్ఞప్తి

మచిలీపట్నం జూన్ 9

రాష్ట్రంలో ఉన్న కాందిశీకుల సమస్యలను సత్వరమే పరిష్కరించి. నదుపాయాలను కల్పించడానికి వీలుగా పునరావాస శాఖ డైరెక్టరేట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయవలసినదిగా కేంద్ర పునరావాస శాఖా మంత్రి శ్రీ కాదిల్కర్‌కు ప్రవాసాంధ్ర మిత్ర సమితి' పంపిన విజ్ఞప్తికి సమాధానంగా. పై కార్యాలయం ఏర్పాటును కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం నుండి తమకు సూచన చేరిందనీ. దాటిని పరిశీలిస్తున్నామనీ. త్వరలో ఈ విషయమై తగు నిర్ణయం తీసుకుంటామనీ తెలియచేసినట్లు సమితి కార్యదర్శి శ్రీ భాను పత్రికా ప్రకటనలో తెలియచేసారు.

12-6-71 శనివారం

రోజు విడుదల

మానవులు. తెలివైన ఏనుగుల మధ్య మిత్రభావాన్ని చిత్రీకరించిన చిత్రం

డేవర్ ఫిలిమ్స్:

"హాథీ మేరే సాథీ"

(ఈస్ట్‌మన్‌కలర్)

రాజేష్‌ఖన్న్, తనూజ, మహమూద్ (జూనియరు)

దర్శకత్వం: ఎమ్. ఎ. తిరుముగం

సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్

లత రాఫీ లిబర్టీ సుధ కల్పన మినర్వా

ఆటలు: 12-00 3-15. 6-30, 9-30

ముందుగా మీ సీట్లు రిజర్వు చేసుకోండి అన్ని థియేటర్లలో అడ్వాన్సుబుకింగు గలదు

—బగత్ పిక్చర్స్ రిలీజ్

కమల్-ప్రభాత్

నేడే చూడండి

ప్రతిరోజూ ఉదయం 11-15 గం.

లవ్ ఇన్ ఆంధ్ర

(క్రొత్త ప్రింట్)

తా॥ కృష్ణ, విజయనిర్మల. పుష్కూరి రాజబాబు వగైరా

KALPANA

THEATRE DELUXE

నేడే చూడండి

రోజూ ఉదయం 11-30 గం.

పల్నాటి యుద్ధం

(సర్టిఫికెట్ ప్రింటు)

తా॥ ఎన్. టి. రామారావు, జానుమతి, ఉమన, గుమ్మడి, రాజనాల అంజలి, కాంతారావు, హరనాథ్ వగైరా

నేడే ఉదయం 10-30 ఆటతో

గొప్ప ప్రారంభం



నేటి నుండి 12 తేదీ వరకు రోజూ 4 ఆటలు

సాగర్ సంగమ్ అంజలి

ఆదిత్య, హైదరాబాద్ ఎయిర్ కండిషన్డ్-హైదరాబాద్ సికిందరాబాద్

ఉ॥ 11-00, 2-30 6-15, 9-30. ఉ॥ 10-30, 2-30, 6-15, 9-30.

నేడే విడుదల!

తెలుగు చలన చిత్ర చరిత్రలో ఒక మధుర ఘట్టం!
ఎన్నెన్నో వ్యయప్రయాసలతో, భారీ ఎత్తున రంగుల్లో
నిర్మింపబడిన మనోహరమైన దృశ్యకావ్యం!....

సుందర్‌లాల్ నహతా సమర్పించు

SS శ్రీకాంత్ & శ్రీకాంత్

ఎంటర్‌ప్రైసెస్ వారి

సీతా అనసూయ

ఈస్ట్‌మన్ కలర్

దర్శకత్వం: బి.ఏ.సుబ్బారావు

సంగీతం: ఆదినారాయణరావు



ఛాయాగ్రహణం: ఎస్.వి. శ్రీకాంత్
కళ: శాంతారాం
కూర్పు: ఎస్.పి.యస్.కృష్ణ
స్టూడియో: జెమిని

రాజశ్రీ రిలీజ్

Printed by K. R. Pattabiram, B.A. for the Proprietor of The Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad, Managing Editor & Publisher: K. R. Nandagopal L.M.E.E. Editor: Gora Sastry.